News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS
చంద్రకాంత్
తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 03 | సంచిక :114 | ఖమ్మం | మంగళవారం, జూన్ 10, 2025 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# బస్‌పాస్ ఛార్జీల పెంపు

- ఇకపై జనరల్ నెలవారీ విద్యార్థి పాస్ ధర రూ.600
- హైదరాబాద్ మెట్రో ఎక్స్‌ప్రెస్‌లలో విద్యార్థి పాస్‌లకు అనుమతి
- టోల్‌ప్లాజా యూజర్ ఛార్జీ ఒక్కొక్కరికి రూ.10 వసూలు
- టీజీఎస్ ఆర్టీసీ ప్రకటన



బస్‌పాస్ ఛార్జీలను సోమవారం నుంచి పెంచినట్లు ఆర్టీసీ ఒక ప్రకటనలో తెలిపింది. విద్యార్థుల బస్‌పాస్ ఛార్జీలను గత మూడేళ్లుగా పెంచలేదని, పెరిగిన ఖర్చుల కారణంగా ఇప్పుడు అన్ని రకాల పాస్‌ల ఛార్జీలను పెంచుతున్నట్లు ప్రకటించింది. హైదరాబాద్ సబర్బన్ ప్రాంతాల్లో సిటీ బస్సుల్లో రద్దీ ఎక్కువగా ఉంటోంది. దీన్ని తగ్గించడానికి ఇకపై ఆర్డినరీతోపాటు హైదరాబాద్ నగరంలో నడిచే మెట్రో ఎక్స్‌ప్రెస్ బస్సులలోనూ పాస్ ఉన్న విద్యార్థులను అనుమతిస్తామని తెలిపింది. దశాబ్దాలుగా ప్రయాణికులు, విద్యార్థులు ఆర్టీసీని ఎంతగానో ఆదరిస్తున్నారని ఛార్జీల పెంపును కూడా స్వాగతించాలని ఆర్టీసీ కోరింది. అదేసమయంలో టోల్‌ప్లాజా యూజర్ ఛార్జీని ఒక్కో ప్రయాణికుడి నుంచి రూ.10 చొప్పున వసూలు చేస్తామంది. టోల్‌ప్లాజా రూట్‌లో వెళితేనే యూజర్ ఛార్జీ ఉంటుందని, ఆ మార్గంలో వెళ్లని బస్సులకు ఇది వర్తించదని స్పష్టంచేసింది. పెంచిన బస్‌పాస్ ఛార్జీలను వెంటనే ఉపసంహరించుకోవాలని సీపీఎం పార్టీ రాష్ట్ర కార్యదర్శి జాన్‌వెస్లీ

వివరాలు 2లో..

# 27 మంది ఉపాధ్యక్షులు.. 69 మంది ప్రధాన కార్యదర్శులు

- పీసీసీ కార్యవర్గంలో కీలక పదవుల ప్రకటన
- ఒక ఎంపీ, ఐదుగురు ఎమ్మెల్యేలు, ఇద్దరు ఎమ్మెల్సీలకు చోటు
- విధేయత, సామాజిక న్యాయానికి ప్రాధాన్యం
- బడుగువర్గాల నేతలకు 68% పదవులు
- వర్కింగ్ ప్రెసిడెంట్ పోస్టులపై కొనసాగుతున్న ఉత్కంఠ



రాష్ట్ర కాంగ్రెస్ శ్రేణులు ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ(పీసీసీ) కార్యవర్గంలో కీలక పదవులను ప్రకటించారు. మొత్తం 27 మంది రాష్ట్ర కాంగ్రెస్ ఉపాధ్యక్షులను, 69 మంది ప్రధాన కార్యదర్శులను పార్టీ అధిష్ఠానం వెల్లడించింది. పీసీసీలో అత్యంత కీలకమైన వర్కింగ్ ప్రెసిడెంట్ పదవులను ఇంకా ప్రకటించలేదు. పదవుల భర్తీలో విధేయత, సామాజిక న్యాయానికి అత్యధిక ప్రాధాన్యం దక్కింది. క్షేత్రస్థాయిలో పార్టీ కోసం పనిచేస్తున్నవారి వివరాలను జిల్లాలవారీగా సేకరించి ఈ పదవులకు ఎంపికచేశారు. మంత్రివర్గ విస్తరణలో మాదిరి పీసీసీలోనూ బడుగువర్గాల వారికి ప్రాధాన్యమిచ్చారు. మొత్తం 27 మంది ఉపాధ్యక్షుల్లో బీసీలకు 8, ఎస్సీలకు 5, ఎస్టీలకు 2, ముస్లిం మైనార్టీలకు 3 కలిపి 67% పదవులు దక్కాయి. ఇక ప్రధాన కార్యదర్శులు 69 మందిలో 68% పదవులు బడుగులకే దక్కాయి. వీరిలో బీసీలకు 26, ఎస్సీలకు 9, ఎస్టీలకు 4, ముస్లింలకు 8 పదవులిచ్చారు. కాంగ్రెస్‌లో ఇరవై ఏళ్లుగా కొనసాగుతున్న సీనియర్ నేతలకే ఎక్కువ పదవులు ఇచ్చినట్లు పార్టీవర్గాలు తెలిపాయి. పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్‌తో కలసి గతంలో ఎన్ఎస్‌యూఐ, యువజన కాంగ్రెస్‌లలో పనిచేసిన వారికి చోటుదక్కడం గమనార్హం. ఉపాధ్యక్ష పదవుల్లో ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ, ఎమ్మెల్సీలు బల్మూరి వెంకట్, బస్వరాజ్ సారయ్యలతోపాటు సీనియర్ నేతలైన కుమార్‌రావు, కొండ్రు పుష్పలీలతోపాటు పార్టీలోకి కొత్తగా వచ్చిన బొంతు రాంమోహన్ వంటి వారికి చోటుదక్కింది. ప్రధాన కార్యదర్శులుగా ముగ్గురు ఎమ్మెల్యేలు వెడ్మ బొజ్జు, పర్నికారెడ్డి, మట్టా రాగమయితోపాటు సీనియర్ నేత షబ్బీర్‌అలీ, కత్తి వెంకటస్వామి, శశికళా యాదవరెడ్డి తదితరులున్నారు. మొత్తమ్మీద ఐదుగురు ఎమ్మెల్యేలు, ఒక ఎంపీ, ఇద్దరు

వివరాలు 2లో..

## శాఖల కేటాయింపుపై కసరత్తు



### కేసీ వేణుగోపాల్‌తో సీఎం భేటీ

### మల్లికార్జున ఖర్గేతో నేడు..

తెలంగాణ మంత్రివర్గంలో కొత్తగా చేరిన ముగ్గురు మంత్రులకు శాఖల కేటాయింపులపై ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి కసరత్తు ప్రారంభించారు. ఇదే అంశంపై సోమవారం మధ్యాహ్నం దిల్లీకొచ్చిన ఆయన సాయంత్రం ఇక్కడి ఇందిరాభవన్‌లో పార్టీ సంస్థాగత వ్యవహారాల ఇన్‌ఛార్జి కేసీ వేణుగోపాల్‌తో సుమారు గంటపాటు చర్చించారు. ఈ సందర్భంగా పాత మంత్రులు చూస్తున్న బాధ్యతలు, ప్రస్తుతం ఖాళీగా ఉన్న శాఖల జాబితాను ఆయనకు అందించినట్లు తెలిసింది. కొత్తవారికి పూర్తిగా కొత్త శాఖలు కేటాయించాలా... పాత మంత్రులు చూస్తున్న అదనపు శాఖలను వారి నుంచి తొలగించి వీరికివ్వాలా... అన్న విషయమై సమాలోచనలు చేశారు. ప్రస్తుతం సీఎంతోపాటు 11 మంది మంత్రుల చేతుల్లో దాదాపు 29 శాఖలున్నాయి. కీలకమైన మున్సిపల్, హోం, విద్యా శాఖలను సీఎం తనవద్దే ఉంచుకున్నారు. శ్రీధర్‌బాబు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, సీతక్కల వద్ద మూడేసి శాఖలున్నాయి. తాజా విస్తరణతో క్యాబినెట్‌లో మంత్రుల సంఖ్య 15కి చేరింది. మంత్రివర్గ విస్తరణలో ఎస్సీ, బీసీ సామాజికవర్గాలకు

వివరాలు 2లో..

## రోడ్డెక్కిన 45 కొత్త ఎలక్ట్రిక్ బస్సులు.. జెండా ఊపి ప్రారంభించిన మంత్రులు



సూర్యాపేట జిల్లాలో కొత్తగా 45 ఎలక్ట్రిక్ బస్సులు రోడ్డెక్కాయి. సూర్యాపేట ఆర్టీసీ డిపోలో 45 ఎలక్ట్రిక్ బస్సులను జెండా ఊపి ప్రారంభించారు డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్. ఈ కార్యక్రమంలో శాసనమండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు పద్మావతి , సామెల్, ఎమ్మెల్సీ శంకర్ నాయక్, జిల్లా కలెక్టర్ తేజస్ నంద లాల్ పవర్ , ఎస్పీ నరసింహ, టూరిజం కార్పొరేషన్ చైర్మన్ పటేల్ రమేష్ రెడ్డి పాల్గొన్నారు. బస్సులు ప్రారంభించిన తర్వాత బస్సులో ప్రయాణించారు మంత్రులు,ఎమ్మెల్యేలు. కాలుష్యం, డీజిల్ వాడకం తగ్గించాలనే లక్ష్యంతో తెలంగాణ ప్రభుత్వం ఈవీ బస్సులపై దృష్టి పెట్టింది. డీజిల్ వాహనాలను తగ్గించాలని ఇటీవల రేవంత్ రెడ్డి కూడా చెప్పారు. ఇందులో భాగంగానే ప్రభుత్వం సొంతంగానే ఎలక్ట్రిక్ బస్సులను కొనుగోలు చేస్తోంది. మహాలక్ష్మీ ఫ్రీ జర్నీ పథకం తెచ్చాక బస్సుల్లో విపరీతంగా

వివరాలు 2లో..

# మహారాష్ట్ర, సీడబ్ల్యూసీ అభ్యంతరాల వల్లే కాళేశ్వరం రీ డిజైన్ చేశాం

- కాళేశ్వరం కమిషన్ విచారణకు హాజరైన మాజీ మంత్రి హరీశ్ రావు
- సుమారు 40 నిమిషాల పాటు ప్రశ్నించిన జస్టిస్ పీసీ ఘోష్
- ప్రాజెక్టు రీడిజైన్‌కు గల కారణాలను వివరించిన హరీశ్
- తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత లేకపోవడం, మహారాష్ట్ర అభ్యంతరాలే ప్రధాన కారణాలని వెల్లడి



హైదరాబాద్: కాళేశ్వరం కమిషన్ ఎదుట మాజీ మంత్రి హరీశ్‌రావు విచారణ ముగిసింది. దాదాపు 40 నిమిషాల పాటు ఆయన్ని జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించారు. ప్రాజెక్టు రీడిజైనింగ్ కారణాలను హరీశ్‌రావు ఆయనకు వివరించారు. కాళేశ్వరం ప్రాజెక్టు లేఅవుట్‌ను చూపించి వివరణ ఇచ్చారు. మహారాష్ట్ర, సీడబ్ల్యూసీ అభ్యంతరాల వల్లే

వివరాలు 2లో..

## నా మనవళ్లను, మనవరాళ్లను రాజకీయాల్లోకి తెచ్చి ముఖ్యమంత్రిని చేస్తా



- ముద్రగడ పద్మనాభం కుటుంబంలో బహిర్గతమైన విభేదాలు
- కూతురు క్రాంతి ఆరోపణలను ఖండించిన ముద్రగడ
- కుమారుడు గిరి వల్లే తను ఆరోగ్యంగా ఉన్నానని వెల్లడి
- గిరి రాజకీయ ఎదుగుదలను కొందరు ఓర్వలేకపోతున్నారని వ్యాఖ్య
- మనవళ్లను కూడా రాజకీయాల్లోకి తెచ్చి ముఖ్యమంత్రిని చేస్తానన్న పద్మనాభం
- ఎన్ని జన్మలెత్తినా కూతురి ఇంటి గడప తొక్కనని స్పష్టం

వివరాలు 2లో..

## సీఎంచంద్రబాబు వచ్చినా సరే.. బనకచర్ల ప్రాజెక్ట్‌ను అడ్డుకుని తీరుతాం



నల్లగొండ: గోదావరి నదిపై ఏపీ ప్రభుత్వం నిర్మిస్తోన్న బనకచర్ల ప్రాజెక్ట్?ను ఎట్టి పరిస్థితుల్లో కట్టనివ్వమని మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. ఏపీ సీఎం చంద్రబాబు వచ్చినా సరే.. బనకచర్ల ప్రాజెక్ట్?ను అడ్డుకుని తీరుతామని తేల్చిచెప్పారు. బనకచర్ల ప్రాజెక్టుపై

వివరాలు 2లో..

## ఆగస్టు 15 కల్లా రాష్ట్రంలోని భూ సమస్యలన్నీ పరిష్కరిస్తాం




2025, ఆగస్టు15 కల్లా రాష్ట్రంలోని భూ సమస్యలు అన్ని పరిష్కరిస్తామని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి పేర్కొన్నారు. సోమవారం (జూన్ 9) మిర్యాలగూడలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు పట్టాల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా మంత్రి పొంగులేటి మాట్లాడుతూ.. కేసీఆర్ రాష్ట్రాన్ని కొల్లగొట్టి రూ.8 లక్షల కోట్ల అప్పులు చేశారు. ఆ అప్పులకు మేం నెలకు రూ.6 వేల కోట్ల వడ్డీలు కడుతున్నామని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి దారుణంగా ఉన్న పేదవాడు బాగుండాలని ఇచ్చిన మాట ప్రకారం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నామన్నారు.
పేద వాడి చిరకాల కోరిక ఇల్లు కట్టుకోవడమని.. ఆ కలను కాంగ్రెస్ పార్టీ తీరుస్తుందన్నారు. రాష్ట్రంలో తొలి విడతగా

వివరాలు 2లో..

## ఏపీలో పలు జిల్లాల్లో భానుడి భగభగలు

- ఏపీలో నేడు కూడా ఎండలు మండిపోతాయటు!
- నేడు 15 జిల్లాల్లో 41-42.5 డిగ్రీల వరకు ఉష్ణోగ్రతలు నమోదుకు అవకాశం
- బుధవారం కూడా రాష్ట్రంలో 40-41 డిగ్రీల వరకు ఎండల తీవ్రత
- నాలుగుచోట్ల 40.9 డిగ్రీలుగా నమోదైన గరిష్ఠ ఉష్ణోగ్రత
- అల్లూరి, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లో వర్షాలు కురిసే సూచన

వివరాలు 2లో..



## సీనియర్ జర్నలిస్ట్ కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్టు



- అమరావతి మహిళలపై వివాదాస్పద వ్యాఖ్యల కేసులో కొమ్మినేని శ్రీనివాసరావు అరెస్ట్
- హైదరాబాద్‌లోని నివాసంలో అదుపులోకి తీసుకున్న ఏపీ పోలీసులు
- సాక్షి టీవీ చర్చలో వ్యాఖ్యలపై రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు, ఫిర్యాదులు
- కొమ్మినేని, కృష్ణం రాజు, సాక్షి యాజమాన్యంపై ఎస్సీ, ఎస్టీ అట్రాసిటీ, ఐటీ చట్టాల కింద కేసులు
- మరో జర్నలిస్ట్ కృష్ణం రాజు పరారీ, ఆయన కోసం ప్రత్యేక బృందాల గాలింపు

వివరాలు 2లో..

# మహారాష్ట్ర, సీడబ్ల్యూసీ అభ్యంతరాల వల్లే కాళేశ్వరం రీ డిజైన్ చేశాం

- మొదటి పేజీ తరువాయి

రీడిజైనింగ్ చేసినట్లు చెప్పారు. తమ్మిడిహట్టి వద్ద నీటి లభ్యత సమస్య వల్ల రీడిజైనింగ్ చేసినట్లు తెలిపారు. వాప్కోస్ ద్వారా సర్వే చేయించిన తర్వాతే ప్రాజెక్టు స్థలం మార్చినట్లు కమిషన్‌కు వివరించారు. మేడిగడ్డ, అన్నారం, సుందిళ్ల బ్యారేజీల గురించి జస్టిస్ పీసీ ఘోష్ ప్రశ్నించగా.. అన్ని ఆనకట్టల నిర్మాణానికి మంత్రివర్గ ఆమోదం ఉందని హరీశ్‌రావు తెలిపారు. ఇంజినీర్ల సూచన మేరకే అన్నారం, సుందిళ్ల బ్యారేజీల మార్పు జరిగిందన్నారు. స్థలాల మార్పు గతంలోనూ కొన్ని ప్రాజెక్టుల విషయంలో జరిగిందని గుర్తు చేశారు. మేడిగడ్డ నుంచి ఎల్లంపల్లికి నేరుగా నీరు తరలించవద్దని విశ్రాంత ఇంజినీర్లు చెప్పారన్న హరీశ్‌రావు.. వారి సూచన మేరకే స్థలం మార్చినట్లు తెలిపారు.

ప్రాజెక్టుకు రుణ సేకరణ కోసమే కాళేశ్వరం కార్పొరేషన్ ఏర్పాటు చేశామని, మంత్రి వర్గ ఆమోదం, ప్రభుత్వ గ్యారెంటీతోనే కార్పొరేషన్ ఏర్పాటు జరిగిందని కమిషన్‌కు వివరించారు. కేంద్రప్రభుత్వ సంస్థలు, బ్యాంకుల నుంచే రుణాలు తీసుకున్నట్లు తెలిపారు. కార్పొరేషన్ నుంచి కాకుండా బడ్జెట్ నుంచి నిధులు ఎందుకు కేటాయించారని పీసీ ఘోష్ ప్రశ్నించారు. జలాశయాల నుంచి ఎత్తిపోసిన నీటి వివరాలను అడిగారు. ఆనకట్టల్లో నీరు నిల్వ చేయాలని ఎవరు ఆదేశించారని ప్రశ్నించగా.. ప్రాజెక్టుల్లో నీటి నిల్వ ఇంజినీర్లు చూసుకునే అంశమని చెప్పారు. ప్రభుత్వం నుంచి ఎలాంటి ఆదేశాలు ఇవ్వలేదని హరీశ్‌రావు వివరించారు.

**స్వయంగా కేసీఆర్ వెళ్లి అడిగినా..**

"కమిషన్ అడిగిన అన్ని ప్రశ్నలకు సమాధానమిచ్చాను. అన్ని ఆధారాలు సమర్పించా. తమ్మిడిహట్టి నుంచి మేడిగడ్డకు ఎందుకు మార్చారని చాలా సేపు ప్రశ్నించారు. తమ్మిడిహట్టి వద్దే కట్టడానికి అన్ని ప్రయత్నాలు చేశామని చెప్పాను. దీనిపై అనాడే అప్పటి మహారాష్ట్ర కాంగ్రెస్ మంత్రిని కోరాం. మీకు మీరుగా నిర్ణయించుకొని పనులు ప్రారంభిస్తే ఖర్చు వృథాగా మారే అవకాశం ఉందని చెప్పారు. తెలంగాణ, మహారాష్ట్ర మధ్య ఐదారు సమావేశాలు జరిగాయి. కేసీఆరే స్వయంగా మహారాష్ట్ర వెళ్లి.. సీఎం ఫడణవీస్‌కు చెప్పే ప్రయత్నం చేశారు. మహారాష్ట్రలో కాంగ్రెస్ ప్రభుత్వం పోయి.. భాజపా ప్రభుత్వం వస్తే.. మళ్లీ సంప్రదించాం. తమ్మిడిహట్టి వద్ద అనుమతించాలని.. ఎంత నష్టపరిహారమైనా ఇస్తామని స్పష్టంగా చెప్పాం. ఏడేళ్లు కాంగ్రెస్ ప్రభుత్వం ఒప్పుకోనప్పుడు మేమెలా ఒప్పుకుంటామని మహారాష్ట్ర సీఎం చెప్పారు. ఏడేళ్లు మహారాష్ట్ర, దిల్లీ, తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం ఉన్నా తమ్మిడి హట్టి వద్ద బ్యారేజ్ ఒప్పించడంతో తీవ్రంగా విఫలమయ్యారు. ఈ సమయంలోనే తమ్మిడిహట్టి వద్ద నీళ్లు లేవని సెంట్రల్ వాటర్ కమిషన్ రెండు లేఖలు రాసింది. నీటి లభ్యత తక్కువ ఉందని.. ప్రత్యామ్నాయం చూసుకోవాలని లేఖలో పేర్కొంది. అందుకే ప్రాజెక్టు రీ డిజైన్ చేయాల్సి వచ్చింది. సీడబ్ల్యూసీ నుంచి వచ్చిన మూడు లేఖలు కమిషన్‌కు ఇచ్చాం" అని హరీశ్‌రావు అన్నారు.

# ఏపీలో పలు జిల్లాల్లో భానుడి భగభగలు

ఆంధ్రప్రదేశ్‌లో వాతావరణం విభిన్నంగా కొనసాగుతోంది. ఒకవైపు పలు జిల్లాలు తీవ్రమైన ఎండలతో మండిపోతుండగా, మరోవైపు కొన్ని ప్రాంతాల్లో వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ వెల్లడించింది. రాబోయే రెండు రోజుల్లో రాష్ట్రంలోని అనేక ప్రాంతాల్లో ఉష్ణోగ్రతలు మరింత పెరిగే సూచనలు కనిపిస్తున్నాయి.

**మంగళవారం (జూన్ 10) పలు జిల్లాల్లో తీవ్ర ఉక్కపోత**

వాతావరణ శాఖ అంచనాల ప్రకారం, మంగళవారం రాష్ట్రంలోని విజయనగరం, మన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, అంబేద్కర్ కోనసీమ, తూర్పు గోదావరి, పశ్చిమ గోదావరి, ఏలూరు, కృష్ణా, ఎన్టీఆర్, గుంటూరు, బాపట్ల, పల్నాడు, ప్రకాశం, శ్రీ పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లాల్లో తీవ్రమైన ఉక్కపోత వాతావరణం నెలకొంటుంది. ఈ జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 41 నుండి 42.5 డిగ్రీల సెల్సియస్ వరకు నమోదయ్యే అవకాశం ఉందని వాతావరణ శాఖ హెచ్చరించింది.

**బుధవారం (జూన్ 11) కూడా కొనసాగనున్న ఎండలు**

ఇక బుధవారం కూడా ఎండల తీవ్రత తగ్గకపోవచ్చని వాతావరణ నిపుణులు అంచనా వేస్తున్నారు. ఆ రోజు కూడా పలు జిల్లాల్లో గరిష్ఠ ఉష్ణోగ్రతలు 40 నుండి 41 డిగ్రీల సెల్సియస్ మధ్య నమోదయ్యే అవకాశం ఉందని తెలిపారు.

నేడు పలుచోట్ల 40 డిగ్రీలు దాటిన ఉష్ణోగ్రతలు

ఇదిలా ఉండగా, సోమవారం (జూన్ 9) రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాల్లో ఇప్పటికే అధిక ఉష్ణోగ్రతలు రికార్డయ్యాయి. తూర్పుగోదావరి జిల్లా రంగంపేట, మన్యం జిల్లా గంగన్నదొరవలస, కృష్ణా జిల్లా పెనుమల్లి, ప్రకాశం జిల్లా మాలెపాడులో 40.9 డిగ్రీల సెల్సియస్ గరిష్ఠ ఉష్ణోగ్రత నమోదైనట్లు అధికారులు వెల్లడించారు.

**కొన్ని జిల్లాల్లో వర్షాలకు అవకాశం**

మరోవైపు, రాష్ట్రంలోని కొన్ని ప్రాంతాలకు వర్ష సూచన కొంత ఉపశమనం

కలిగించేలా ఉంది. అల్లూరి సీతారామరాజు, అన్నమయ్య, చిత్తూరు, తిరుపతి జిల్లాల్లోని కొన్ని ప్రదేశాలలో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే

అవకాశం ఉందని వాతావరణ శాఖ పేర్కొంది. ఈ వర్షాల వల్ల ఆయా ప్రాంతాల్లో ఉక్కపోత నుంచి ప్రజలకు కొంత ఊరట లభించే వీలుంది. మొత్తం మీద రాష్ట్రంలో కొన్నిచోట్ల ఎండల తీవ్రత, మరికొన్ని చోట్ల వర్షాలతో మిశ్రమ వాతావరణం కొనసాగుతోంది.

# నా మనవళ్లను, మనవరాళ్లను రాజకీయాల్లోకి తెచ్చి ముఖ్యమంత్రిని చేస్తా: ముద్రగడ

కాపు ఉద్యమ నేత, వైసీపీ నాయకుడు ముద్రగడ పద్మనాభం కుటుంబంలో నెలకొన్న విభేదాలు తారస్థాయికి చేరాయి. ఆయన కుమార్తె క్రాంతి చేసిన ఆరోపణలపై ముద్రగడ తీవ్రంగా స్పందించారు. ఓ బహిరంగ లేఖ ద్వారా తన ఆవేదనను, ఆగ్రహాన్ని వ్యక్తం చేస్తూ, కుమారుడు గిరి రాజకీయ భవిష్యత్తుపై కీలక వ్యాఖ్యలు చేశారు. తన కుమార్తె క్రాంతి జనసేన పార్టీలో చేరినప్పటి నుంచి తండ్రీకూతుళ్ల మధ్య దూరం పెరుగుతూ వచ్చింది. ఇటీవల, తన తండ్రి ముద్రగడ పద్మనాభంను ఆయన కుమారుడు గిరి నిర్బంధించారని, క్యాన్సర్ చికిత్సకు కూడా ఆటంకం కలిగిస్తున్నారని క్రాంతి సోషల్ మీడియా వేదికగా ఆరోపణలు చేశారు. తన తండ్రి సంరక్షణ తనకు ఎంతో అవసరమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు.ఈ ఆరోపణలపై ముద్రగడ పద్మనాభం తీవ్రంగా స్పందించారు. కుమార్తె పేరును కూడా ప్రస్తావించడానికి ఇష్టపడని ఆయన, ఓ బహిరంగ లేఖ విడుదల చేశారు. అందులో, తన కుమార్తె చెప్పినవన్నీ పచ్చి అబద్ధాలని కొట్టిపారేశారు. "ఒక కుటుంబం నా కుటుంబంపై కుట్రలు పన్నుతోంది" అని ఆయన మండిపడ్డారు. తన చిన్న కుమారుడు గిరి వల్లే తాను ప్రస్తుతం ఆరోగ్యంగా ఉన్నానని, అతని సంరక్షణలోనే ఉన్నానని స్పష్టం చేశారు."మా అబ్బాయి గిరి ఎదుగుదల గురించి నిత్యం ఏడుస్తూనే ఉంటున్నారు. ఓర్వలేకపోతున్నారు, రగిలిపోతున్నారు. వాళ్లకు వచ్చే పోయే కాలం ఏంటో తెలియదు. నా కొడుకు రాజకీయంగా పైకి వస్తే తప్పేంటి? మేమేమైనా వారిని డబ్బులు అడిగామా? వారి సాయం కోరామా? ఏమీ లేదే, వాళ్లకు సంబంధం ఏంటి?" అని ముద్రగడ ప్రశ్నించారు. కొందరు తన కుమారుడి రాజకీయ ఎదుగుదలను చూసి తట్టుకోలేకపోతున్నారని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు.అంతటితో ఆగకుండా, "నా మనవళ్లను, మనవరాళ్లను కూడా రాజకీయాల్లోకి దింపుతాను. వాళ్లను ముఖ్యమంత్రి స్థాయికి తీసుకెళతాను" అని ముద్రగడ సంచలన ప్రకటన చేశారు. తన కుమారుడికి, వియ్యంకుడికి, తనకు మధ్య విభేదాలు సృష్టించాలనే ప్రయత్నాలు మానుకోవాలని హితవు పలికారు. "నా కొడుక్కి నాకు మనస్పర్థలు పెంచి దూరం చేస్తే, వాళ్ల గడప తొక్కుతానని అనుకుంటున్నారు. ఈ జన్మకే కాదు, ఎన్ని జన్మలెత్తినా వాళ్ల గుమ్మం ఎక్కను" అని ఆయన తీవ్ర స్వరంతో తేల్చిచెప్పారు.

# 27 మంది ఉపాధ్యక్షులు.. 69 మంది ప్రధాన కార్యదర్శులు

ఎమ్మెల్సీలకు ఈ పదవులు కట్టబెట్టారు. మిగిలిన వారిలో ఎక్కువ మంది ఎన్నో ఏళ్లుగా పార్టీ కోసం పనిచేస్తున్న వారేనని పీసీసీ అధ్యక్షుడు మహేశ్‌కుమార్‌గౌడ్ 'ఈనాడు'కు తెలిపారు. సీనియర్లు, జూనియర్ల కలయికతో కొత్త తరానికి కూడా తగిన ప్రాధాన్యమిచ్చినట్లు ఆయన వివరించారు. పార్టీ కోసం క్షేత్రస్థాయిలో కష్టపడి పనిచేసేవారికే రాష్ట్ర కార్యవర్గంలో చోటు కల్పించడానికి కృషిచేశామన్నారు. వర్కింగ్ ప్రెసిడెంట్ పదవుల భర్తీలోనూ సామాజిక న్యాయానికే పెద్దపీట వేస్తామని ఆయన స్పష్టంచేశారు.

**ప్రధాన కార్యదర్శులు...**

ఎమ్మెల్యేలు... వెడ్మ బొజ్జు, సీహెచ్ పర్ణికారెడ్డి, మట్టా రాగమయి, నేతలు... షబ్బీర్‌అలీ, సీహెచ్ రాంభూపాల్, ఎ.సంజీవ్ ముదిరాజ్, బొజ్జా సంధ్యారెడ్డి, మల్లాడి రామిరెడ్డి, అబ్దేషి సదాలక్ష్మి, ఎం.బేబీ స్వర్ణకుమారి, ధారాసింగ్ తాండూరు, జి.శశికళా యాదవరెడ్డి, కత్తి వెంకటస్వామి, మహమ్మద్ అబ్దుల్ ఫహీం, సంతోష్‌కుమార్ రుద్ర, దుర్గం భాస్కర్, మహమ్మద్ ఖాజా ఫక్రుద్దీన్, వి.జగదీశ్వర్‌గౌడ్, నరేష్‌జాదవ్, అల్లంభాస్కర్, గిరిజా శెట్కార్, కొప్పుల ప్రవీణ్‌కుమార్, ఎ.జంగారెడ్డి, కస్బా శ్రీనివాస్‌రావు, దుద్దిళ్ల శ్రీనివాస్, బద్దం ఇంద్రకరణ్‌రెడ్డి, చరగని దయాకర్, పీసరి మహిపాల్‌రెడ్డి, గజ్జెలకాంతం, ఈద్పుగంటి సుబ్బారావు, చకిలం రాజేశ్వరరావు, ఈర్ల కొమరయ్య, ఎ.రవిబాబు, నాగ సీతారాములు, శానెం శ్రీనివాస్‌గౌడ్, పృథ్వీచౌదరి వేముల, అంబడి రాజేశ్వర్, డీడీ వెంకట్‌రాజ్, బోరెడ్డి ప్రభాకర్‌రెడ్డి, పల్లె శ్రీనివాస్‌గౌడ్, కాట్ల రంగారావు, పి.శ్రీనివాస్‌రెడ్డి, మాడు సత్యనారాయణగౌడ్, తోపాజీ అనంతకిషన్, వి.రామారావుగౌడ్, అచ్యుత్ రమేష్‌బాబు, పెద్దనోళ్ల బాల మురళీకృష్ణ(చిన్న), ఎం.రాజీవ్‌రెడ్డి, షమీమ్ ఆఫ్రా, ఈవీ శ్రీనివాస్‌రావు, మిథున్‌రెడ్డి, అమొగోత్ వెంకటేష్‌పవార్, రాయగిరి కల్పనాయాదవ్, రాజేష్ కషిపాక, రహమత్ హుస్సేన్, పి.ప్రసన్నకుమార్ శర్మ, మహమ్మద్ అసదుద్దీన్, నందిమళ్ల యాదయ్య ముదిరాజ్, దైదా రవీందర్, ఉప్పల శ్రీనివాస్‌గుప్త, గడ్డం చంద్రశేఖర్‌రెడ్డి, జి.నాగభూషణం, ఉపేందర్‌రెడ్డి, ధర్మారావు, నూతి సత్యనారాయణగౌడ్, దుర్గాప్రసాద్, సి.వెంకట గోవింద్‌రావు, పెండ్లి శ్రీనివాసులురెడ్డిలు ప్రధాన కార్యదర్శులుగా నియమితులయ్యారు.

**వీరే కొత్త ఉపాధ్యక్షులు**

ఎంపీ రఘువీర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు నాయిని రాజేందర్‌రెడ్డి, చిక్కుడు వంశీకృష్ణ, ఎమ్మెల్సీలు బల్మూరి వెంకట్, బస్వరాజ్ సారయ్య, నేతలు... కుమార్‌రావు, ఝాన్సీరెడ్డి, బండి రమేశ్, కొండ్రు పుష్పలీల, కోట నీలిమ, కైలాశ్‌కుమార్, నమిండ్ల శ్రీనివాస్, ఆత్రం సుగుణ, గాలి అనిల్‌కుమార్, చిట్ల సత్యనారాయణ, లకావత్ ధనవంతి, ఎం.వేణుగౌడ్, కొమిరెడ్డి వినయ్‌రెడ్డి, కొండేటి మల్లయ్య, ఎం.ఎ.ఫహీం, సురేష్‌కుమార్, బొంతు రాంమోహన్, ఆఫ్సర్ యూసుఫ్‌జాహీ, ఎస్.జగదీశ్వర్‌రావు, ముజాహిద్ ఆలంఖాన్, గుమ్ముల మోహన్‌రెడ్డి, చిన్నపటల సంగమేశ్వర్‌లు ఉపాధ్యక్షులుగా నియమితులయ్యారు.

## ఆగస్టు 15 కల్లా రాష్ట్రంలోని భూ సమస్యలన్నీ పరిష్కరిస్తాం

- మొదటి పేజీ తరువాయి

నియోజక వర్గానికి 3500 ఇళ్ల చొప్పున మొత్తం 4.5 లక్షల ఇళ్ళు మంజూరు చేశామని పేర్కొన్నారు. 20 లక్షల ఇళ్లు నిర్మించడమే మా ప్రభుత్వ లక్ష్యమన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం డబుల్ బెడ్రూం ఇళ్లు ఇస్తామని ప్రజలను మోసం చేసిందని..

## బస్‌పాస్ ఛార్జీల పెంపు

- మొదటి పేజీ తరువాయి

సోమవారం ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. పేదలు ప్రయాణించే ఆర్టీసీ బస్సుల్లో పెద్దఎత్తున బస్‌పాస్ ఛార్జీలు పెంచడం ప్రభుత్వానికి, ఆర్టీసీకి తగదని ఆయన నిరసన తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఒకవైపు మహాలక్ష్మి పేరుతో ఉచిత బస్ ప్రయాణమంటూనే, మరోపక్క ఛార్జీలు పెంచిందని ఆయన విమర్శించారు.

## రోడ్డెక్కిన 45 కొత్త ఎలక్ట్రిక్ బస్సులు.. జెండా ఊపి ప్రారంభించిన మంత్రులు

- మొదటి పేజీ తరువాయి

రద్దీ పెరిగిపోయింది. బస్సులు సరిపోవడం లేదు. ఇప్పటికే ఆర్టీసీ బస్సులు మొరాయిస్తున్నాయి.వాటిని రిపేర్ చేయాలంటే ఎక్కువ ఖర్చు అవుతోంది. అందుకనే కొత్త బస్సులు కొనుగోలు చేసి ప్రయాణికులకు అందుబాటులోకి తెస్తోంది ప్రభుత్వం.

## శాఖల కేటాయింపుపై కసరత్తు

ప్రాధాన్యం కల్పించి, సామాజిక న్యాయ సిద్ధాంతాన్ని ప్రజల్లోకి బలంగా తీసుకెళ్లామని, మంత్రులకు శాఖల కేటాయింపులోనూ అదే ప్రాధాన్యం కొనసాగించాలనే విషయంపైనా వారు మాట్లాడుకున్నట్లు సమాచారం. మిగిలిన ఖాళీల భర్తీ అంశం కూడా ప్రస్తావనకు వచ్చినట్లు సమాచారం. మాజీ మంత్రి పి.సుదర్శన్‌రెడ్డితోపాటు మరో ఇద్దర్ని క్యాబినెట్‌లోకి తీసుకోవాలని భావించినప్పటికీ సాధ్యంకాకపోవడానికి దారితీసిన అంశాలపై ఇద్దరు నేతలు మాట్లాడుకున్నట్లు తెలిసింది. అసంతృప్త నాయకులతో పార్టీ రాష్ట్ర నాయకత్వం మాట్లాడిన విషయంపైనా రేవంత్‌రెడ్డి... వేణుగోపాల్ దృష్టికి తీసుకెళ్లినట్లు సమాచారం.ఇప్పటివరకున్న సమాచారం ప్రకారం ముఖ్యమంత్రి, పాత మంత్రుల శాఖల్లో మార్పులు చేయబోరని, కొత్తవారికి కొత్త శాఖలు కేటాయిస్తారని పార్టీ నాయకులు పేర్కొంటున్నారు. హెూం, ప్రాథమిక, ఉన్నత, వైద్య విద్య శాఖలు, పశు సంవర్ధకం, పాడి పరిశ్రమాభివృద్ధి, గనులు, మైనార్టీ సంక్షేమం, వాణిజ్య పన్నులు, కార్మిక, ఎంఎస్ఎంఈ, క్రీడలు, యువజన వ్యవహారాల శాఖలు ఖాళీగా ఉన్నాయి. ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖను ఎవరికీ కేటాయించలేదు. మున్సిపల్ శాఖను కోర్, రూరల్ విభాగాలుగా విభజించారు. ఇందులో కొన్ని కొత్త మంత్రులకు అప్పగించవచ్చని చెబుతున్నారు. అయితే, ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జునఖర్గేతో చర్చించిన అనంతరం దీనిపై ఒక నిర్ణయానికి రావాలని వారిద్దరూ ఏకాభిప్రాయానికి వచ్చినట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో రేవంత్‌రెడ్డి మంగళవారం మల్లికార్జునఖర్గేతో సమావేశమయ్యే అవకాశం ఉందని కాంగ్రెస్ నాయకులు చెబుతున్నారు. ఆ తర్వాతే శాఖల కేటాయింపుపై స్పష్టత వస్తుందని భావిస్తున్నారు.

## ఆగస్టు 15 కల్లా రాష్ట్రంలోని భూ సమస్యలన్నీ పరిష్కరిస్తాం

- మొదటి పేజీ తరువాయి

కానీ మేం మాత్రం ఇచ్చిన మాట ప్రకారం ఇళ్లు ఇచ్చి తీరుతామని స్పష్టం చేశారు. ధరణికి పోర్టల్?కి భూ భారతికి చాలా తేడా ఉందని.. అధికారులు దేశవ్యాప్తంగా పర్యటించి ఎటువంటి లోపాలు లేకుండా అద్భుతమైన చట్టాన్ని రూపొందించారని చెప్పారు. రెవెన్యూ అధికారులు మీ ఇంటికి వచ్చి ఏవైనా సమస్యలు ఉంటే సరి చేస్తారని.. మీరు ఎటు తిరగవలసిన అవసరం లేదన్నారు. భూ భారతి చట్టం భవిష్యత్తులో దేశానికే రోల్ మోడల్?గా నిలుస్తోందని ఆశాభావం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ పార్టీ నాయకులు అనేక భూములు కబ్జాలు చేశారని.. అవన్నీ వెనక్కి తీసుకుని వస్తామని చెప్పారు. అధికారంలోకి వచ్చిన కొద్ది కాలంలోనే రూ.21 వేలకోట్లు రుణ మాఫీ చేశామని.. కేసీఆర్ ప్రభుత్వం 10 ఏళ్లలో చేసిన ఋణ మాఫీ కేవలం రూ.17 వేల కోట్లేనని అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అద్భుతమైన పరిపాలన అందిస్తున్నామన్నారు.

### సీఎంచంద్రబాబు వచ్చినా సరే.. బనకచర్ల ప్రాజెక్ట్‌ను అడ్డుకుని తీరుతాం

- మొదటి పేజీ తరువాయి

న్యాయస్థానాన్ని ఆశ్రయిస్తామన్నారు. ఏపీ ప్రభుత్వం బనకచర్ల ప్రాజెక్ట్ నిర్మాణాన్ని విరమించుకోవాలని సూచించారు. సోమవారం (జూన్ 9) మిర్యాలగూడ సబ్ కలెక్టర్ కార్యాలయంలో మంత్రి కోమటిరెడ్డి మీడియాతో మాట్లాడారు. జస్టిస్ పీసీ ఘోష్ నేతృత్వంలోని కాళేశ్వరం విచారణ కమిషన్ ముందు హరీష్ రావు అన్ని అబద్ధాలే చెప్పాడని ఆరోపించారు.

పదేళ్ల పాలనలో కేసీఆర్ ఎన్నో అక్రమాలకు పాల్పడ్డాడని.. ఆరు లక్షల కోట్ల అప్పులు చేసి తెలంగాణను అప్పుల కుప్పగా మార్చాడని విమర్శించారు. రాబోయే మూడు సంవత్సరాల్లో ఎస్ఎల్బీసీ టన్నెల్ పూర్తిచేసి నీళ్లు అందిస్తామన్నారు. సొంత బిడ్డే కేసీఆర్ చుట్టూ దయ్యాలు ఉన్నాయని చెప్తుంది. అయినా కేసీఆర్?కు ఇంకా జ్ఞానోదయం కలగట్లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వ ఐదేళ్ల కాలంలో ఐదు లక్షల ఇందిరమ్మ ఇండ్లు పూర్తి చేసి తీరుతామని.. కాంగ్రెస్ ప్రభుత్వం పేదోడి కలను నెరవేస్తుందన్నారు.

బీఆర్ఎస్ హయాంలో పదేళ్ల పాటు ఉమ్మడి నల్గొండ జిల్లాను కేసీఆర్ ఎండబెట్టారని మండిపడ్డారు. తాను మంత్రి అయ్యాక ఉమ్మడి నల్గొండ జిల్లా అభివృద్ధికి రూ.1600 కోట్ల నిధులు మంజూరు చేశామని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలనే కాదు.. చెప్పనివి కూడా చేస్తుందన్నారు. ఫోన్ టాపింగ్ వ్యవహారాన్ని రాష్ట్ర ప్రభుత్వం సీరియస్?గా తీసుకోవడంతో.. బీఆర్ఎస్ డైరెక్షన్?లో దాక్కున్న ప్రభాకర్ రావు బయటికి వచ్చిండని ఆరోపించారు.

## ప్రభుత్వ ఉద్యోగులు వడియారంలో బడిబాట ర్యాలీ




**జూన్ 09 ( సీ కే న్యూస్ ) చేగుంట:**చేగుంట మండలం వడియారం గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా ర్యాలీ నిర్వహించడం జరిగింది. ఇంటింటా కరపత్రాలను పంచుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులను చేర్చినట్లు అయితే పిల్లలకు మంచి భవిష్యత్తు ఉంటుందని. ప్రభుత్వ పరంగా కలిగే ప్రయోజనాలు పొందుతారని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు సిద్ధిరాములు తో పాటు పాఠశాల ఉపాధ్యాయులు ప్రియదర్శిని, వసంత, సంతోషిమాత సీఆర్పీ రమేష్,తల్లిదండ్రులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి ఆర్థిక సాయం అందజేసిన చౌదరి శ్రీనివాస్




**జూన్ 09 (సీ కే న్యూస్) చేగుంట:**చేగుంట మండల్ ఇబ్రహీంపూర్ గ్రామంలో దుబ్బాక నియోజకవర్గం కాంగ్రెస్ ఇన్చార్జి చెరుకు శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు ఇటీవల మరణించిన ముప్పిడి మంగవ్వ కుటుంబానికి దశ దిన కర్మకు 50 కిలోల బియ్యం అందజేసిన చౌదరి శ్రీనివాస్ ఇట్టి ఈ కార్యక్రమంలో దొర గొల్ల పోచయ్య మరిపల్లి గణేష్ సాకలి కుమార్ నీల యాదయ్య ముప్పిడి మల్లయ్య ఎర్రగుళ్ల వెంకన్న ముప్పిడి రాజు పిడి కనకరాజు ముప్పిడి కిష్టయ్య ముప్పిడి కర్ణాకర్ ముప్పిడి నరసయ్య ముప్పిడి శేఖర్ స్వామి తదితరులు పాల్గొన్నారు

## జర్నలిస్టుల సమస్యల పై పోరాడుదాం

తెలంగాణా జర్నలిస్ట్ యూనియన్ జనగాం జిల్లా ఇంచార్జి మొహమ్మద్. షానూర్ బాబా



**జనగాం టౌన్ (సీ కే న్యూస్)** తెలంగాణ రాష్ట్రంలో పెండింగ్ లో ఉన్న జర్నలిస్టు సమస్యలను పోరాడి సాధిద్దామని తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జనగామ జిల్లా ఇంచార్జి మహమ్మద్ షానూర్ బాబా అన్నారు.సోమవారం రోజున తెలంగాణ జర్నలిస్టు యూనియన్ జనగామ జిల్లా అధ్యక్షులు బూస రమేష్ ఆధ్వర్యంలో జరిగిన సమావేశంలో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ జిల్లా ఇన్చార్జి షానూర్ పాల్గొన్నారు.అనంతరం మాట్లాడుతూ పోరాడి సాధించుకున్న స్వరాష్ట్రంలో జర్నలిస్టులకు తీరని అన్యాయం జరిగిందని సమస్యలు పరిష్కారం కావడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఇండ్ల స్థలాల సమస్యలు, కార్పొరేట్ హాస్పిటల్ లో హెల్త్ కార్డులు చెల్లకపోవడం, జర్నలిస్టులపై దాడులు పెరగడం, అర్హులైన అందరికీ అందరికీ అక్రిడేషన్ కార్డులు కల్పించాలని,50 సంవత్సరాలు పైబడిన జర్నలిస్టులకు పింఛన్ సౌకర్యం కల్పించాలని, ప్రతి జర్నలిస్టులకు హెల్త్ ఇన్సూరెన్స్ కల్పించాలని డిమాండ్ చేశారు.

ఈ కార్యక్రమంలో జర్నలిస్టులు రాజేష్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం




**సీకే న్యూస్ వేములపల్లి జూన్ 9** :వేములపల్లి మండల కేంద్రంలోని స్థానిక జడ్పీహెచ్ఎస్ లో విద్యను అభ్యసించినటువంటి1996-97 సంవత్సరానికి సంబంధించినటువంటి విద్యార్థులు ఆదివారం రోజున పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనాన్ని నిర్వహించుకున్నారు.ఈ సందర్భంగ ఆనాడు కలిసి చదువుకున్నటువంటి విద్యార్థిని విద్యార్థులు ఒకచోట కలుసుకుని ఒకరినొకరు పలకరించుకొని మంచి చెడులు తెలుసుకున్నారు ఈ సందర్భంగ వారికి చదువు చెప్పినటువంటి వారి గురువులను ఆత్మీయంగా పలకరిస్తూ వారిని సన్మానించడం జరిగింది.పలువురు విద్యార్థులు మాట్లాడుతూ తామంతా ఇలా ఒక దగ్గర కలుసుకోవడంతో చిన్ననాటి జ్ఞాపకాలు గుర్తుకు వస్తున్నాయని ఆనాటి అల్లరి ఆనాటి కలగొలుపు మళ్ళీ తిరిగి రానివి అని మా గురువులు చెప్పిన ప్రతి ఒక్క మాటను శ్రద్ధతో గుర్తు పెట్టుకోవడంతో ఈరోజు ప్రతి వక్కరము ఏదో ఒక స్థాయిలో ఉన్నామని అన్నారు ఈ కార్యక్రమంలో

నకిరేకంటి సోమయ్య,దైద సత్యం, పుట్టల సోమయ్య,పాల్వాయి శ్రీనివాస్,మధుసూదన్ రెడ్డి, లలిత మరియు ఉపాధ్యాయులు,ఉపాధ్యాయునీలు ఆనాటి విద్యార్థులు విద్యార్థినిలు పాల్గొన్నారు

# పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వ పాలన...

- రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి
- అర్హులైన అందరికీ దశల వారీగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు
- ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలంలో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రివర్యులు పొంగులేటి



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్, 09:**పేదలకు అండగా ఇందిరమ్మ ప్రభుత్వ పాలన మన రాష్ట్రంలో కొనసాగుతుందని రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు.

సోమవారం మంత్రి, ఏదులాపురం మున్సిపాలిటీ, ఖమ్మం రూరల్ మండలాల్లో పర్యటించి పలు రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేసారు.

ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలోని మద్దులపల్లిలో 94 లక్షల అంచనా వ్యయంతో ఖమ్మం- సూర్యాపేట ఆర్ అండ్ బి రోడ్డు నుండి ఆటో నగర్- పొన్నేకల్ డొంక వరకు నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, రెండు పడకల గృహం అప్పగింత ధృవ పత్రాలను లబ్ధిదారులకు అందజేశారు.

పోలేపల్లి గ్రామంలో పోలేపల్లి నుండి రాజీవ్ గృహకల్ప కాలనీ ఎన్.ఎస్. కెనాల్ లాక్స్ వరకు 2 కోట్ల 86 లక్షలతో నిర్మించనున్న బి.టి. రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఖమ్మం రూరల్ మండలం తెల్దారుపల్లి గ్రామం ఎస్సీ నివాస ప్రాంతంలో 50 లక్షలు అంచనా వ్యయంతో నిర్మించనున్న 11 అంతర్గత సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేసి, గ్రామంలో ఇందిరమ్మ ఇళ్లు మంజూరైన ఎల్. బాబు, భారతి దంపతుల ఇంటి నిర్మాణానికి భూమి పూజలు చేసి, త్వరగా ఇంటి నిర్మాణం పూర్తి చేసుకోవాలని, వెంట వెంటనే డబ్బులు మంజూరు చేస్తానని తెలిపారు.

ఈ సందర్భంగా తెల్దారుపల్లిలో మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ 50 లక్షలతో నేడు అంతర్గత సిసి రోడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేసుకున్నామని, వీటిని మరో 10 రోజులలో పూర్తి చేస్తున్నట్లు మంత్రి తెలిపారు. గతంలో 81 లక్షల రూపాయల విలువ గల సిసి రోడ్లను గ్రామంలో నిర్మించామని మంత్రి గుర్తు చేశారు. ముత్యాలమ్మ గుడి నుంచి దోబిఘాట్ వరకు, ఖమ్మం నుంచి కోదాడ తెల్దారుపల్లి, తెల్దారుపల్లి నుంచి రాముడి చెరువు, తెల్దారుపల్లి నుంచి తల్లంపాడు వరకు 10 కోట్ల 50 లక్షల రూపాయలతో 4 రోడ్లు మంజూరు చేసామని మంత్రి తెలిపారు.

81 లక్షల రూపాయలతో ఖమ్మం నుంచి తెల్దారుపల్లి వరకు రోడ్డు మరమ్మతు పనులు పూర్తి చేసామని అన్నారు. 20 లక్షల రూపాయలతో ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఏర్పాటు చేశామని, నీటిపారుదల శాఖ సంబంధిత రెండు పనులు పూర్తి చేశామని త్రాగునీటి ఇబ్బందులు పరిష్కరించామని అన్నారు.

ఇందిరమ్మ ప్రభుత్వం ఏర్పడిన తర్వాత పేదల కోసం గతంలో అమలవుతున్న సంక్షేమ కార్యక్రమాలను కొనసాగిస్తూ ఆర్థిక పరిస్థితిని బాగు చేస్తూ నూతనంగా 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 గ్యాస్ సిలిండర్, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, సన్న బియ్యం సరఫరా, సన్న వడ్లకు క్వింటాళ్ల 500 బోనస్, రైతు భరోసా 12 వేల రూపాయలకు పెంపు, 21 వేల కోట్ల రుణ మాఫీ, ఇందిరమ్మ ఇండ్ల వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.

గ్రామంలో 60 ఇందిరమ్మ ఇండ్లు మంజూరు చేశామని, గత పాలకులు విస్మరించిన డబుల్ బెడ్ రూమ్ ఇండ్లను కూడా పూర్తి చేస్తున్నామని అన్నారు. అర్హులైన ప్రతి పేదవాడికి విడతల వారీగా ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే బాధ్యత ఇందిరమ్మ ప్రభుత్వం తీసుకుంటుందని, పేదలకు అండగా ఉండే ప్రభుత్వం ఇందిరమ్మ ప్రభుత్వం అని తెలిపారు.

కార్యక్రమంలో రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర రావు మాట్లాడుతూ గత ఏడాదిన్నర కాలంలో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో ప్రజల కోసం అనేక సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలను అమలు చేస్తున్నామని అన్నారు. ఇందిరమ్మ ఇళ్లు, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, 500 రూపాయల గ్యాస్, రేషన్ కార్డు దారులకు సన్న బియ్యం సరఫరా చేస్తూనే అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టినట్లు తెలిపారు.

గ్రామాలలో అంతర్గత సీసీ రోడ్లు, డ్రైయిన్, నీటి పారుదల కాల్వలు వంటి అనేక అభివృద్ధి కార్యక్రమాలు వందల కోట్ల రూపాయలతో చేపట్టామని అన్నారు. యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ లను 200 కోట్ల రూపాయలతో అంతర్జాతీయ ప్రమాణాలతో నిర్మిస్తున్నట్లు ఆయన తెలిపారు.

ఈ కార్యక్రమాల్లో మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాథ్ బాబు, ఖమ్మం ఆర్డీఓ నరసింహా రావు, ఏదులాపురం మునిసిపల్ కమీషనర్ శ్రీనివాస రెడ్డి, ఖమ్మం రూరల్ మండల తహసీల్దార్ రామ్ ప్రసాద్, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు గ్రామస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## విపత్తు నిర్వహణ సమన్వయంతో చేపట్టాలి.....

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- సమీకృత జిల్లా కలెక్టరేట్ లో 1077 టోల్ కంట్రోల్ నెంబర్ ఏర్పాటు
- మహబూబాబాద్, వరంగల్ జిల్లాలో కురిసే వర్షాలను నిరంతర పర్యవేక్షణ
- విపత్తుల నిర్వహణపై ఎస్డిఆర్ఎఫ్ పోలీస్ అధికారులతో సమావేశం నిర్వహించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్, 09 :**విపత్తు నిర్వహణ కార్యక్రమాలను సమన్వయంతో చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు.

సోమవారం కలెక్టర్, కలెక్టరేట్ సమావేశం మందిరంలో విపత్తుల నిర్వహణపై అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి సంబంధిత ఎస్డిఆర్ఎఫ్ పోలీస్ అధికారులతో సమీక్షించారు.

గత సంవత్సరం వచ్చిన భారీ వరద, తీసుకున్న చర్యలు, తదితర అంశాలను జిల్లా కలెక్టర్ వివరించారు.

ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ మాట్లాడుతూ ఎప్పుడు రాని విధంగా గత సంవత్సరం భారీ స్థాయిలో వరద వచ్చిందని కలెక్టర్ తెలిపారు. 2023 లో వచ్చిన 24 అడుగుల వరద అతి పెద్దది అనుకుంటే 2024 సంవత్సరంలో 40 అడుగుల వరద వచ్చిందని అన్నారు. ఆ సమయంలో సామాజిక మాధ్యమాల్లో చాలా మేరకు తప్పుడు ప్రచారాలు జరిగాయని అన్నారు. ఖమ్మం జిల్లాలో వరద ఉధృతి అధికంగా ఉండటం, ఎస్.డి.ఆర్.ఎఫ్., ఎన్.డిఆర్.ఎఫ్. బృందాలు ముందుగా లేకపోవడం, ప్రజలు ముందుగా వరద ఉధృతి ఊహించకపోవడం వంటి అనేక కారణాల వల్ల చాలా ఇబ్బందులకు గురి అయ్యామని కలెక్టర్ తెలిపారు.

పాత తప్పులు పునరావృతం కాకుండా ఖమ్మం జిల్లాలో వరద పరిస్థితులపై అప్రమత్తంగా ఉండేందుకు ముందస్తు చర్యలు చేపట్టామని అన్నారు. మహబూబాబాద్, వరంగల్ జిల్లాల్లో కురిసే వర్షం వివరాలను కూడా ట్రాక్ చేస్తు, మున్నేరు, ఇతర నదుల ప్రవాహాల వివరాలను వాట్సప్ గ్రూపుల ద్వారా జిల్లా అధికారులకు ఎప్పటికప్పుడు అందిస్తున్నామని కలెక్టర్ తెలిపారు.

సమీకృత జిల్లా కలెక్టరేట్ లో కంట్రోల్ రూమ్ 1077 నెంబర్ తో ఏర్పాటు చేశామని అన్నారు. 380 మంది సామాన్య ప్రజలకు శిక్షణ అందించి ఆపద మిత్రలను ఏర్పాటు చేశామని అన్నారు. గ్రామ స్థాయిలో ఆపద మిత్రలు, పంచాయతీ కార్యదర్శి, విద్యుత్, నీటి పారుదల శాఖ, ఆశా కార్యకర్త, అంగన్వాడి టీచర్ లతో డిజాస్టర్ టీం ఏర్పాటు చేసుకున్నామని తెలిపారు.

గ్రామ స్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు బృందాలను ఏర్పాటు చేసినట్లు, రాబోయే బుధవారం నాడు మాక్ డ్రిల్ వంటి కార్యక్రమం నిర్వహించి విపత్తు సమాచారం క్షేత్రస్థాయికు చేరుతుందో లేదో పరిశీలిస్తామని అన్నారు. ప్రతి గ్రామంలో గజ ఈతగాళ్ళను గుర్తించామని, మండలంలో అవసరమైన బోట్, ఇతర సామాగ్రి అందుబాటులో పెడుతున్నట్లు కలెక్టర్ అన్నారు.

గ్రామాలలో పర్యటించి ముందుగా వారి పరిధిలోని వల్నరబుల్ ప్రాంతాలు, శిథిలావస్థకు ఉన్న ఇండ్లు, ఒంటరి మహిళలు, వృద్ధులు, వివిధ బలహీన వర్గాల ప్రజలు ఉన్న లోతట్టు ప్రాంతాలను, ఆపద సమయంలో ఏర్పాటు చేయాల్సిన రిలీఫ్ సెంటర్ ను ముందుగానే గుర్తిస్తున్నామని, అక్కడ అవసరమైన సౌకర్యాల కల్పనకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాలకు నేరుగా జిల్లా కలెక్టరేట్ నుంచి కాంటాక్ట్ అవుతామని అన్నారు. ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందాలకు అవసరమైన పరికరాలు, సేఫ్టీ మేటిరియల్, ఇతర అంశాలపై సమాచారం అందిస్తే వాటిని అందుబాటులో పెడతామని తెలిపారు.

విపత్తు సమయంలో వినియోగించే పరికరాలు ముందుగా వాడి మనకు అలవాటు చేసుకోవాలని అన్నారు. ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందం సభ్యులు ఖమ్మం జిల్లాలో గతంలో అధికంగా వచ్చిన వరద ప్రభావిత ప్రాంతాల్లో పర్యటించి ప్రజలకు కూడా కొంత అవగాహన కల్పించాలని అన్నారు.

కొత్తగూడెం 6వ బేటాలియన్ అధికారి డి. శివ ప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ 98 మంది వరకు రాష్ట్ర స్థాయిలో విపత్తు నిర్వహణ పట్ల శిక్షణ పొందారని, వీరికి అవసరమైన పరికరాలపై జాబితా అందిస్తామని అన్నారు. విపత్తు సమయంలో వచ్చి అవసరమైన సంపూర్ణ సహకారం అందిస్తామని అన్నారు.

ఈ సమావేశంలో జిల్లా రెవెన్యూ అధికారి ఏ. పద్మశ్రీ , ఎస్.డి.ఆర్.ఎఫ్. బృందం అసిస్టెంట్ కమాండెంట్ డి. శ్రీనివాస్ రావు, ఆర్.ఎస్.ఐ. లు శ్రీవాస్తవ్, శ్రీకాంత్, సురేష్, ఆర్.ఐ. జానయ్య, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అర్జీలు వెంటనే పరిష్కరించాలి...

- జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్
- ప్రజావాణిలో అర్జీలు స్వీకరించిన జిల్లా కలెక్టర్



**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్ -09:**ప్రజావాణిలో వచ్చిన అర్జీలను వెంటనే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ జిల్లా అధికారులను ఆదేశించారు.

సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి తో కలిసి అర్జీలను స్వీకరించారు.

ఖమ్మం కాల్వ ఒడ్డులోని హిందూ స్మశాన వాటిక నిర్వహణ కమిటీ ఖమ్మం మున్నేరు నదిపై కేబుల్ బ్రిడ్జి నిర్మాణంలో తమకు చెందిన 14 షాపులను తొలగించారని, వీటి ద్వారా వచ్చే ఆదాయంతో మధ్యాహ్న భోజనం, ఐ బ్యాంక్ వంటి అనేక కార్యక్రమాలు నిర్వహిస్తామని, దయచేసి ఇట్టి సమస్యకు పరిష్కారం చూపాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఖమ్మం ఆర్డీవో కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు.

ఏదులాపురం మున్సిపాలిటీకి చెందిన పగడం దేవకర్మ తాము కరోనా సమయం నుంచి స్వీపర్ గా పని చేస్తున్నానని, తనను నేడు విధుల నుంచి తొలగించారని, ఉపాధి కల్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, ఏదులాపురం మున్సిపల్ కమీషనర్ కు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

కోణిజెర్ల మండలం కంకణాల నవ్య తాను ఎస్సి మాదిగ కులానికి చెందినానని,ఇటీవల 10వ తరగతి ఉత్తీర్ణత సాధించానని, గురుకుల పాఠశాలలో ఇంటర్ చదివేందుకు ప్రవేశ పరీక్ష లో ఏం గ్రేడ్ వచ్చిందని తనకు హైదరాబాద్ లో సీట్ వచ్చిందని, ఖమ్మం జిల్లాలో సీటు ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా ఎస్సి అభివృద్ధి అధికారికి రాస్తూ సీటు కేటాయించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించారు.

చింతకాని మండలం నరసింహాపురం గ్రామానికి చెందిన ఎల్.సుగుణ తన భర్త ఎల్. ముత్తయ్య 2010లో మరణించారని, గతంలో తమకు ఆపద్భాందు పథకం మంజూరు అయిందని, దానిని వర్తింప చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ డీ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు.

ఈ ప్రజావాణిలో డిఆర్వో ఏ. పద్మశ్రీ, డిఆర్డీవో సన్యాసయ్య, కలెక్టరేట్ ఏఓ అరుణ, జిల్లా అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# లైన్స్ క్లబ్ ఆఫ్ తొలి మహిళ అధ్యక్షురాలుగా కమల రాజశేఖర్.

- ఆధ్యాత్మిక, సేవ రంగంలో విశిష్ట సేవలు అందించిన కమలా రాజశేఖర్.
- ఆదివారం రాత్రి ప్రమాణస్వీకారం చేసిన నూతన కార్యవర్గ సభ్యులు.
- పాల్గొన్న ఎమ్మెల్యే వెంకటరావు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా / భద్రాచలం ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 09,** భద్రాచలం కమ్మ సత్రం నందు లయన్స్ క్లబ్ అఫ్ భద్రాచలం వారి ఆధ్వర్యంలో లయన్స్ క్లబ్ నూతన కమిటీ 25-26 సంవత్సరానికి గాను 32వ అధ్యక్ష,కార్యవర్గ ప్రమాణ స్వీకారం కార్యక్రమం నిర్వహించారు. లయన్స్ క్లబ్ తొలి అధ్యక్షులుగా కమల రాజశేఖర్ ప్రమాణ స్వీకారం చేశారు. కమల రాజశేఖర్ చదువుకునే రోజుల్లోనే పలు సేవా కార్యక్రమాలు చేపట్టే వారిని తన సన్నితులు పేర్కొన్నారు. బి ఏ చదివిన కమలా రాజశేఖర్ తన తండ్రి వైద్యులు కావడంతో పేదవారి కష్టాలు ఎలా ఉంటాయో కల్లారా చూసిన వ్యక్తి. చదువు అయిపోయిన తర్వాత భద్రాచలం ఏజెన్సీ ప్రాంతమైన దుమ్ముగూడెం మండలం లక్ష్మీనగరం గ్రామానికి చెందిన ప్రముఖ చిన్నపిల్లల వైద్యులు పిన్నింటి రాజశేఖర్ తో వివాహం జరిగింది. భద్రాచలం ఏజెన్సీ అంటేనే గిరిజను ఎక్కువగా ఉండే ప్రాంతం, మొదట్నుంచి కమల రాజశేఖర్ కి సేవ చేయటం అంటే చాలా ఇష్టం, వివాహం అయిన తర్వాత డాక్టర్ రాజశేఖర్ కూడా ప్రోత్సహించడంతో పేద మధ్యతరగతి ప్రజలకు సేవ చేయటం అదృష్టంగా భావించిన కమల రాజశేఖర్, 2011లో వికాస తరంగణి సంస్థ ద్వారా ఆధ్యాత్మిక సేవా రంగంలో తొలి అడుగులు వేస్తూ, ఈ రోజున శ్రీ సీతారామచంద్ర స్వామి వారి సేవలో ప్రతిరోజు సేవ చేస్తూ భక్తులకు తన ఒత్తుగా సాహసకాలలో అందిస్తూ వస్తున్నారు. లైన్స్ క్లబ్ మెంబెర్గా 32 సంవత్సరాలుగా కొనసాగుతూ 2025, 26 సంవత్సరానికి గాను లైన్స్ క్లబ్ తొలి మహిళ అధ్యక్షురాలు కావడం విశేషం. దుమ్ముగూడెం మండలంలోని సొంత గ్రామం లక్ష్మీనరం, ఉన్నంబట్టి గ్రామాల్లో ఆలయాలను నిర్మించి భక్తులకు స్వామివారి సేవలను అందేందుకు దోహదపడ్డారు. భద్రాచలం పట్టణంలోని బస్టాండ్ వెనక శివానంద ఆశ్రమం అధ్యక్షురాలుగా కొనసాగుతూ ఎంతోమంది అనాధలకు చేయూతని ఇస్తున్నారు. కమల రాజశేఖర్ గోదారి వరదల సమయంలోనూ కరోనా సమయంలోను ప్రజలకు పలు రకాలుగా సేవలందించారు. ఆమె లైన్స్ క్లబ్ తొలి మహిళ అధ్యక్షురాలు కావడం పట్ల రాజకీయ నాయకులు, పట్టణ ప్రముఖులు ,వ్యాపారస్తులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.




# పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంటరీ అవార్డును అందుకున్న కొత్తగూడెం త్రీటౌన్ సిఐ శివప్రసాద్.

అభినందించిన జిల్లా ఎస్పీ రోహిత్ రాజు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 09,** జూన్ 2వ తేదీన హైదరాబాద్ పరేడ్ గ్రౌండ్స్ నందు జరిగిన తెలంగాణ ఆవిర్భావ ఉత్సవాలలో భాగంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పోలీస్ మెడల్ ఫర్ గ్యాలంటరీ అవార్డును అందుకున్న కొత్తగూడెం త్రీ టౌన్ ఇన్స్పెక్టర్ శివ ప్రసాద్ ని సోమవారం జిల్లా ఎస్పీ రోహిత్ రాజు తమ కార్యాలయంలో ప్రత్యేకంగా అభినందించడం జరిగింది. మావోయిస్టు ప్రభావిత ప్రాంతాల్లో సమర్థవంతంగా విధులు నిర్వర్తించినందుకుగాను ఇన్స్పెక్టర్ శివప్రసాద్ ఈ అవార్డును దక్కించుకునారు. పోలీస్ శాఖలో క్రమ శిక్షణ, నిబద్ధత తో పనిచేసే అధికారులు, సిబ్బందికి ఎప్పటికైనా ప్రత్యేక గుర్తింపు, గౌరవం లభిస్తుందని ఈ సందర్భంగా ఎస్పీ తెలియజేశారు. ఈ కార్యక్రమం లో కొత్తగూడెం డిఎస్పి రెహమాన్ కూడా పాల్గొన్నారు.

# ధరణి పోర్టల్ నుండి రైతులను ఆదుకునేందుకే భూభారతి.

రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్ కొత్వాల.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్ ),జూన్ 09,** గత ప్రభుత్వం రైతులను అన్ని విధాల ఇబ్బందులకు గురి చేసిందని అప్పుడు రూపొందించిన ధరణి పోర్టల్ వలన రైతులు ఎంతో విలపించారని, రైతులను ఆదుకునేందుకే ఇప్పటి కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి పోర్టల్ ను రూపొందించి రైతులను ఆదుకుంటుందని రాష్ట్ర మార్క్ ఫెడ్ మాజీ డైరెక్టర్, డి సి ఎం ఎస్ మాజీ చైర్మన్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రతి గ్రామంలో రైతు సదస్సులు నిర్వహణలో భాగంగా సోమవారం పాల్వంచ మండలం పరిధిలోని పాండురంగాపురం గ్రామంలో రైతు వేదిక వద్ద రైతు సదస్సు నిర్వహించారు. గ్రామ రైతులు తమ భూ సమస్యలను రెవిన్యూ అధికారులకు దరఖాస్తు చేసుకోవాలన్నారు, రైతు సదస్సులో కొత్వాల పాల్గొని దరఖాస్తు విధానాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ అపరిష్కృతంగా ఉన్న భూ సమస్యలను పరిరక్షించేందుకే కాంగ్రెస్ ప్రభుత్వం భూభారతి చట్టాన్ని రూపొందించింది అన్నారు. రైతుల భూ సమస్యల పరిష్కారమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని అన్నారు. రైతులు తమ భూ సమస్యలను రైతు సదస్సులలో అధికారులకు దరఖాస్తు చేసుకోవాలని కొత్వాల అన్నారు.

ఈ కార్యక్రమంలో పాల్వంచ తహసిల్దార్ ధారా ప్రసాద్, పట్టణ రెవెన్యూ అధికారి ఎస్ రవికుమార్ రెడ్డి, మాజీ జడ్పిటిసి ఎర్రంశెట్టి ముత్తయ్య, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కొండం వెంకన్న, కాంగ్రెస్ నాయకులు కలగట్ల నాగిరెడ్డి, అడ్వకేట్ పిట్టల రాము, లింగం శ్రీను, మార్గం అంకయ్య, గంగిరెడ్డి సురేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# బీ.ఎల్.ఓలకు గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలి.

రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 09,** బూత్ స్థాయి అధికారులకు (బీఎల్ఓ) గుర్తింపు కార్డులు పంపిణీ చేయాలని, ఈ నెల 25వ తేదీ లోపు ఈ ప్రక్రియను పూర్తి చేయాలని రాష్ట్ర ప్రధాన ఎన్నికల అధికారి సి.సుదర్శన్ రెడ్డి సూచించారు. సోమవారం ఆయన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా కలెక్టర్లు, అదనపు కలెక్టర్లతో సమీక్ష జరిపారు. ఈ సందర్భంగా సీఈఓ మాట్లాడుతూ, 1200 లకు పైగా ఓటర్లు ఉన్న చోట కొత్తగా పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయాలని అన్నారు. ఇదివరకు 1500 వరకు ఓటర్లు ఉంటే ఒక పోలింగ్ కేంద్రంగా ఏర్పాటు చేశామని, ప్రస్తుతం 1200 లోపు ఓటర్లకు ఒక పోలింగ్ కేంద్రం అందుబాటులో ఉండేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ మేరకు కొత్తగా గుర్తించిన పోలింగ్ కేంద్రాలతో కూడిన ప్రతిపాదనల జాబితాను ఈ నెల 20వ తేదీ లోపు పంపించాలని కలెక్టర్లకు సూచించారు. అదేవిధంగా అవసరమైన చోట కొత్తగా బూత్ లెవెల్ అధికారులను నియమించాలని, వారు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులుగా స్థానికులై ఉండాలని, ఒకవేళ అందుబాటులో లేని పక్షంలో అంగన్వాడీ కార్యకర్తలను నియమించ వచ్చని తెలిపారు. ఎస్. ఎస్. ఆర్-2026 ప్రక్రియ కోసం చేపట్టాల్సిన కార్యాచరణ ప్రణాళికను రూపొందించు కోవాలని, ఈ నెల 15 వ తేదీ లోపు తమకు వివరాలు సమర్పించాలని సీఈఓ సూచించారు. వీడియో కాన్ఫరెన్సులో అదనపు కలెక్టర్ డి. వేణుగోపాల్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్ కాశయ్య, ఎన్నికల సూపర్డెంట్ రంగ ప్రసాద్, కలెక్టరేట్ ఎన్నికల విభాగం సిబ్బంది నవీన్, తదితరులు పాల్గొన్నారు.




# బస్సు పాస్ రేట్లను పెంచడం విద్యార్థులను మోసం చేయడమే.

**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 9.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం కేంద్రంలో మీడియాతో మాట్లాడుతూ.

ఉచిత బస్సు ప్రయాణం పేరుతో, విద్యార్థుల బస్ పాస్ ల పైన రేట్లు పెంచిన తెలంగాణ సర్కార్ అని భారతీయ జనతా పార్టీ యువమోర్చా మండల అధ్యక్షుడు శ్రీ మందడీ రంజిత్ రెడ్డి స్థానిక మండల పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడినారు. తెలంగాణ ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం పేరుతో తెలంగాణ ఆర్టీసీని నష్టాల్లో నెట్టిందని, ఆ నష్టాన్ని పూడ్చడం కోసం చదువుకునే విద్యార్థుల బస్ పాస్ రేట్లు పెంచిందని వారు ఎద్దేవా చేశారు. తక్షణమే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పెంచిన బస్ పాస్ రేట్లు తగ్గించకుంటే రానున్న రోజులలో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పత్రికా ప్రకటనలో వెల్లడించారు.



# కొత్తగూడెంలో మిన్నంటిన సిపిఐ శ్రేణుల సంబురాలు.




ఎమ్మెల్యే కూనంనేనిపై వేసిన అనర్హత పిటిషన్ డిస్మిస్ చేసిన హైకోర్టు.

మోటార్ సైకిళ్లతో ర్యాలీ.. బాణాసంచా పేల్చి సంబురాలు.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 09,** కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పై ప్రత్యర్థి ప్రోద్భలంతో ఓ వ్యక్తి వేసిన అనర్హత పిటిషన్ ఏడాదిన్నర నిరీక్షణ అనంతరం తెలంగాణ హై కోర్ట్ సోమవారం డిస్మిస్ చేసింది. అనర్హత పిటిషన్ డిస్మిస్ కావడంతో నియోజకవర్గంలో సిపిఐ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరి భవన్' నుంచి మోటార్ సైకిళ్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రధాన సెంటర్లలో బాణాసంచా పేల్చి తమ ఆనందాన్ని చాటుకున్నారు. ర్యాలీ సందర్భంగా సెంటర్లలో జరిగిన సభల్లో నాయకులు మాట్లాడుతూ దొడ్డిదారిన అందలం ఎక్కుదామనుకున్న ప్రత్యర్థులకు గౌరవ న్యాయస్థానం ఇచ్చిన తీర్పు చెంపపెట్టులాంటిదని, ఇది ప్రజల గెలుపన్నారు. అప్రజాస్వామికంగా పదవి పొందాలనుకోవడం అవివేకమని, ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవ హైకోర్టు పరిగణలోకి తీసుకొని న్యాయమైన తీర్పు ఇచ్చిందని పేర్కొన్నారు. కూనంనేని నేతృత్వంలో నియోజకవర్గం అన్నివిధాలా అభివృద్ధి సాదిస్తున్న క్రమంలో జీర్ణించుకోలేని కొందరు వ్యక్తులు అభివృద్ధిని, కూనంనేని చేస్తున్న కృషిని అడ్డుకునే కుట్రలు చేస్తున్నారన్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా నియోజకవర్గం అన్నివిధాలా అభివృద్ధి సాదిస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, మునిగడప వెంకటేశ్వర్లు, గెడ్డాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, కె రత్నకుమారి, ఎస్ కె ఫహీమ్, పొలమూరి శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, పల్లపోతూ సాయి, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, యూసుఫ్, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, సత్యనారాణయ చారి, గుత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## కొత్తగూడెంలో మిన్నంటిన సిపిఐ శ్రేణుల సంబురాలు.

- ఎమ్మెల్యే కూనంనేనిపై వేసిన అనర్హత పిటిషన్ డిస్మిస్ చేసిన హైకోర్టు.
- మోటార్ సైకిళ్లతో ర్యాలీ.. బాణాసంచా పేల్చి సంబురాలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 09,** కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పై ప్రత్యర్థి ప్రోద్భలంతో ఓ వ్యక్తి వేసిన అనర్హత పిటిషన్ ఏడాదిన్నర నిరీక్షణ అనంతరం తెలంగాణ హై కోర్ట్ సోమవారం డిస్మిస్ చేసింది. అనర్హత పిటిషన్ డిస్మిస్ కావడంతో నియోజకవర్గంలో సిపిఐ శ్రేణులు సంబురాలు జరుపుకున్నారు. సిపిఐ జిల్లా కార్యాలయం 'శేషగిరి భవన్' నుంచి మోటార్ సైకిళ్లతో భారీ ర్యాలీ నిర్వహించారు. ప్రధాన సెంటర్లలో బాణాసంచా పేల్చి తమ ఆనందాన్ని చాటుకున్నారు. ర్యాలీ సందర్భంగా సెంటర్లలో జరిగిన సభల్లో నాయకులు మాట్లాడుతూ దొడ్డిదారిన అందలం ఎక్కుదామనుకున్న ప్రత్యర్థులకు గౌరవ న్యాయస్థానం ఇచ్చిన తీర్పు చెంపపెట్టులాంటిదని, ఇది ప్రజల గెలుపన్నారు. అప్రజాస్వామికంగా పదవి పొందాలనుకోవడం అవివేకమని, ప్రజలు ఇచ్చిన తీర్పును గౌరవ హైకోర్టు పరిగణలోకి తీసుకొని న్యాయమైన తీర్పు ఇచ్చిందని పేర్కొన్నారు. కూనంనేని నేతృత్వంలో నియోజకవర్గం అన్నివిధాలా అభివృద్ధి సాదిస్తున్న క్రమంలో జీర్ణించుకోలేని కొందరు వ్యక్తులు అభివృద్ధిని, కూనంనేని చేస్తున్న కృషిని అడ్డుకునే కుట్రలు చేస్తున్నారన్నారు. ఎవరెన్ని కుట్రలు పన్నినా నియోజకవర్గం అన్నివిధాలా అభివృద్ధి సాదిస్తుందని స్పష్టం చేశారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దుర్గరాసి వెంకటేశ్వర్లు, సలిగంటి శ్రీనివాస్, జిల్లా సమితి సభ్యులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, మునిగడప వెంకటేశ్వర్లు, గెడ్డాడు నగేష్, భూక్యా శ్రీనివాస్, కె రత్నకుమారి, ఎస్ కె ఫహీమ్, పొలమూరి శ్రీనివాస్, మాచర్ల శ్రీనివాస్, పల్లపోతూ సాయి, పోరెడ్డి శ్రీనివాసరెడ్డి, యూసుఫ్, ధర్మరాజు, బోయిన విజయ్ కుమార్, సత్యనారాణయ చారి, గుత్తుల శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# పి.ఎం. బ్రదర్స్ ఆసుపత్రిలో తనిఖీలు

రోగి మరణం వార్త కథనాల నేపథ్యంలో తనిఖీలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా/ చుంచుపల్లి ప్రతినిధి,జూన్ 09,** ప్రతికూల వార్తల నివేదిక తర్వాత పి.ఎం. బ్రదర్స్ ఆసుపత్రిలో తనిఖీ నిర్వహించిన జిల్లా వైద్యాధికారులు. జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డి యం%డ% హెచ్ ఓడాక్టర్ ఎల్. భాస్కర్ సూచనల మేరకు, రోగి మరణానికి సంబంధించిన ప్రతికూల వార్తల నివేదికకు ప్రతిస్పందనగా పి.ఎం. బ్రదర్స్ ఆసుపత్రిలో తనిఖీ నిర్వహించబడింది.డిప్యూటీ డీఎంహెచ్వో డాక్టర్ ఎస్. జయలక్ష్మి నేతృత్వంలోని తనిఖీ బృందం సుమోటోగా విచారణ నిర్వహించడాని కి ఆసుపత్రిని సందర్శించింది. ఆ బృందం సౌకర్యాన్ని క్షుణ్ణంగా తనిఖీ చేసి సంబంధిత వైద్య రికార్డులను ధృవీకరించింది.డాక్టర్ మధువరన్ (ప్రోగ్రామ్ ఆఫీసర్), ఎండీ. ఫైజ్మోహియుద్దీన్ (డిప్యూటీ డెమో) సోమ్లా నాయక్ సి హెచ్ ఓ సమక్షంలో తనిఖీ నిర్వహించబడింది.తదుపరి అవసరమైన చర్య కోసం డి ఎం హెచ్ ఓ కి వివరణాత్మక నివేదిక సమర్పించబడుతుంది.

# బ్రిటిష్ దౌర్జన్యాలను ఎదిరించిన వీర యోధుడు బిర్సా ముండా.

- 125వ వర్ధంతి సందర్భంగా నివాళులు అర్పించిన.
- ఆదివాసి సంక్షేమ పరిషత్ మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు కుంజా రమాదేవి.
- మహా జన సమితి ఆదివాసి మహిళ కన్వీనర్ కంగాల రమణకుమారి.

**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 09,** బిర్సా ముండా 125 వ వర్ధంతి వాళ్ల కేంద్రం ఏరియాలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆదివాసి సంక్షేమ పరిషత్ మహిళ రాష్ట్ర అధ్యక్షురాలు కుంజా రమాదేవి మహా జన సమితి రాష్ట్ర మహిళా కన్వీనర్ కంగాల రమణ కుమారి నివాళులు అర్పించారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిర్సా ముండా యొక్క నాయకత్వం, అతి చిన్న వయసులో చేసిన గిరిజన ఉద్యమ సారధ్యన్నీ స్మరించుకున్నారు.19వ శతాబ్దపు చివరి రోజుల్లో, నేటి బీహార్, ఝార?ండ్ ఆటవి ప్రాంతాల్లో, బ్రిటిషు కాలంలో జరిగిన మిలీనేరియన్ ఉద్యమానికి సారథ్యం వహించాడని, 22 ఏళ్ల వయసు 1897 లోనే బ్రిటీషర్లపై యుద్ధం ప్రకటించి బ్రిటిషర్లను గడగడ లాడించిన యోధుడినీ గుర్తు చేసుకున్నారు. ప్రతి ఒక్కరూ కూడా ఆదివాసీల కోసం పోరాటం చేసిన యోధులను ఎవరు కూడా మర్చిపోకుండా వారి ఉద్యమాలను స్ఫూర్తిగా తీసుకొని ముందు తరాలకు ఉద్యమ స్ఫూర్తిని ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమానికి మంజుల, కృష్ణవేణి, వేణి, దీపిక, దుర్గారావు, కనక ,కామాక్షి, ఆదిలక్ష్మి, దుర్గ, దేవి, శృతి, సుజాత తదితరులు పాల్గొన్నారు..



# జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోండి.

జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),జూన్ 09,భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కోర్ట్ లో జూన్ 14 వ తారీకు జరిగే జాతీయ లోక్ అదాలత్ ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్ పాటిల్ వసంత్ కార్యదర్శి ఎం.రాజేందర్ సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. కాబట్టి మీ మీద కానీ, మీకు తెలిసిన వాళ్ల మీద కానీ, మీ బంధువుల మీద కాని ఏమైనా కేసులు ఉన్నట్లైతే వాటిని (కాంప్రమైజ్ ) రాజీ చేసుకోవచ్చని అన్నారు.యాక్సిడెంట్ కేసులు,సివిల్ కేసులు,చీటింగ్ కేసులు,చిట్ ఫన్డ్ కేసులు, భూతగాదాలు కు సంబంధించిన కేసులు,వివాహ బంధానికి సంబంధించిన కేసులు,చిన్నచిన్న దొంగతనం కేసులు, ట్రాఫిక్ చాలాన్, డ్రంక్ అండ్ డ్రైవ్ కేసులు , కుటుంబ తగాదాలు ,బ్యాంకు లావాదేవీల కేసులు , టెలిఫోన్ బకాయిల కేసులు ,కొట్టుకున్న కేసులు
, సైబర్ క్రైమ్ కేసులు , చిట్ ఫండ్ కేసులు ,చెక్ బౌన్స్ కేసులు మొత్తం 15 అకాల కు సంబంధించిన కేసులు
ఈ లోకదాలత్ లో రాజీ చేసుకుని, కేసును పూర్తిగా క్లోజ్ చేసుకునే అవకాశాన్ని కక్షిదారులు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

## ఎమ్మెల్యే సహకారంతో నిరుపేద కుటుంబానికి రెండు లక్షల 50 వేల రూపాయల ఎల్ఓసి చెక్కు అందజేత.

కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి సత్తిరెడ్డి సౌజన్యంతో.



సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 9. యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని మొగిలిపాక గ్రామంలో, ఇటీవల అనారోగ్యంలో ఉన్న పవిత్రకు రెండు లక్షల 50 వేల ఎల్ఓసి చెక్కు అందజేసిన ఎమ్మెల్యే కుంభం కుమార్ రెడ్డి సహకారంతో,
మొగిలిపాక గ్రామానికి చెందిన మర్ల పవిత్ర గత కొన్ని రోజులుగా తీవ్రమైన అనారోగ్యంతో హాస్పిటల్లో ఉన్నది, హాస్పిటల్ బిల్లు కట్టలేక అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న పవిత్రకు ఎమ్మెల్యే కుంభ%శీ% అనిల్ కుమార్ రెడ్డి తన నిధుల నుండి రెండు లక్షల 50 వేల రూపాయలు (ఎల్ ఓ సి చెక్కు)ను మామిడి సత్తిరెడ్డి సమక్షంలో అందజేయడం జరిగింది,అనంతరం కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు మామిడి సత్తిరెడ్డి మాట్లాడుతూ అనారోగ్యంలో ఉంటూ వైద్యం చేసుకోలేక అనేకమంది పేదలు ఇబ్బంది పడుతున్నారని అనారోగ్యంలో ఉన్న పేద ప్రజలను ఎమ్మెల్యే ఆదుకుంటున్నారని వారు అన్నారు.మొగిలిపాక గ్రామానికి చెందిన పవిత్రకు చెక్కు అందజేసిన ఎమ్మెల్యే గారికి కృతజ్ఞతలు తెలిపినారు, ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు పబ్బు ఎల్లయ్య జై సింహ రెడ్డి నరేంద్ర చారి అంజిరెడ్డి నిషాకర్ రెడ్డి మర్ల నరసింహ షేక్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు

## నేడు బీసీ రిజర్వేషన్ సదస్సు కు తీన్మార్ మల్లన్న రాక




సికె న్యూస్ ప్రతినిధి,ఖమ్మం : ప్రెస్ క్లబ్ లో పొడకంటి రాంబాబు అధ్యక్షతన 42శాతం బీసీల రిజర్వేషన్ అమలు కొరకు జూన్ 10న ఖమ్మంలో ఎంబి గార్డెన్ లో జరుగు సదస్సు జయప్రదం కోరుతూ ప్రెస్ మీట్ నిర్వహించడం జరిగినది . ముఖ్యఅతిథిగా హాజరైన అటువంటి పాల్వంచ రామారావు మాట్లాడుతూ. ఎమ్మెల్సీ అయినటువంటి తీన్మార్ మల్లన్న ఈ సదస్సుకు హాజరు కావడం హర్షించదగ్గ విషయమని బీసీలు గనుక ఈ 42 రెండు శాతం రిజర్వేషన్ను దక్కించుకోకపోతే అంతకంటే పేదరికం అంతకంటే అవమానము ఏముండదని ఇకనైనా రాజకీయాలకు అతీతంగా బీసీ సమాజం ఐక్యం కావాల్సిన సందర్భం ఉంది కనుక దానిలో భాగంగా జరిగే ఈ సదస్సును బహుజన ప్రజానీకం అందరూ జయప్రదం చేయాలి అని అన్నారు . పసుపులేటి నాసరయ్య మాట్లాడుతూ ఖమ్మం జిల్లాలోని భయంకరమైన కుల వ్యవస్థ కొనసాగుతుందని ఒకటి రెండు కులాల మధ్యనే రాజ్యం బందీ అయిపోయిందని వాపోయారు మనం ఐక్యమయ్యేందుకు జరుగు బహుజన సదస్సులను జయప్రదం చేయాల్సిన బాధ్యత ప్రతి బీసీ బిడ్డపై ఉంది అని అన్నారు . ముదిరాజ్ రాష్ట్ర నాయకులు లింగనబోయిన లక్ష్మణ్ రావుల హనుమంతరావు మాట్లాడుతూ బీసీలు తక్షణమే కమ్మారెడ్ల యలమలు పార్టీలను విడకపోతే మన జాతులకు మనము ద్రోహం చేసిన వాళ్లమవుతామని తక్షణమే ఆ పార్టీలను వీడాలని సూచించారు . జరగబోయే ఈ సదస్సును ముదిరాజ్ సోదరులు జయప్రదం చేయాలని కోరారు . తీన్మార్ మల్లన్న టీం ఖమ్మం జిల్లా అధ్యక్షులు పెద్దప్రోలు కోటేశ్వరరావు మాట్లాడుతూ తీన్మార్ మల్లన్న తో పాటు రిటైర్ జస్టిస్ చంద్ర కుమార్ కూడా బీసీ రిజర్వేషన్ సదస్కు రావటం ఆశించదగ్గ విషయమని ఈ సదస్సు ద్వారా ఈ రాష్ట్రానికి ఈ దేశానికి ఖమ్మం జిల్లా బహుజన ప్రజానీకం ఒక సంకేతం ఇవ్వబోతుందని అన్నారు . ఈ కార్యక్రమంలో టీవీ రాజు , పెళ్లూరి విజయ్ కుమార్ తదిరులు పాల్గొన్నారు .

# పేద మహిళలను భాగస్వామ్యం చేస్తూ నూతన మహిళా సంఘాల ఏర్పాటు...

- రాష్ట్ర పంచాయతీ రాజ్ %ద% గ్రామీణ అభివృద్ధి శాఖ మంత్రివర్యులు దనసరి అనసూయ (సీతక్క)
- నవంబర్ నాటికి మహిళా శక్తి భవనాల నిర్మాణం పూర్తి చేయాలి
- పెట్రోల్ పంప్ ఏర్పాటు అనువైన స్థలాలను వెంటనే ఎంపిక చేయాలి
- సోలార్ విద్యుత్ ప్లాంట్ ఏర్పాటుకు అనువైన భూములను 10 రోజుల్లో గుర్తించాలి
- జూన్ 12న పండగ వాతావరణం లో పాఠశాలల పున ప్రారంభం చేయాలి
- బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమంపై వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్షించిన మంత్రి సీతక్క




సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్ -09: పేద మహిళలను భాగస్వామ్యం చేస్తూ నూతన మహిళా సంఘాలను ఏర్పాటు చేయాలని రాష్ట్ర పంచాయతీ రాజ్ %ద% గ్రామీణ అభివృద్ధి శాఖల మంత్రివర్యులు దనసరి అనసూయ (సీతక్క) అన్నారు. సోమవారం హైదరాబాద్ నుంచి మంత్రి, సిఎస్ కే. రామ కృష్ణారావుతో కలిసి బడి బాట, ఇందిరా మహిళా శక్తి కార్యక్రమాల పై జిల్లా కలెక్టర్ లతో వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సమీక్ష నిర్వహించారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ లో జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డా. పి. శ్రీజ తో కలిసి, ఖమ్మం కలెక్టర్ క్యాంప్ కార్యాలయం నుంచి పాల్గొన్నారు
ఈ సందర్భంగా మంత్రివర్యులు ధనసరి అనసూయ (సీతక్క) మాట్లాడుతూ, మహిళా శక్తి భవనాలకు ముఖ్యమంత్రి చేతుల మీదుగా గత నవంబర్ మాసంలో శంకుస్థాపన చేసుకున్నామని, చాలా జిల్లాలో వీటి పురోగతి ఆశించిన స్థాయిలో లేదని అన్నారు. పంచాయతీరాజ్ శాఖ ఇంజనీర్ల సమన్వయం చేసుకుంటూ నిర్దేశించుకున్న గడువు లోపు పనులు పూర్తయ్యేలా చూడాలని అన్నారు.
మహిళా సంఘాల ద్వారా ప్రభుత్వ పాఠశాలలో చదివే పిల్లలకు ఏకరూప దుస్తులు కుట్టు పనులు వేగంగా జరిగాయని, దీనికి కృషి చేసిన ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. జూన్ 12న పాఠశాలలో పునః ప్రారంభోత్సవం సందర్భంగా పండగ వాతావరణం లో పిల్లలకు ఏకరూప దుస్తులు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేయాలని మంత్రి ఆదేశించారు.
ప్రభుత్వ పాఠశాలల పునః ప్రారంభోత్సవం సందర్భంగా పారిశుధ్య నిర్వహణకు అధిక ప్రాధాన్యత కల్పించాలని అన్నారు. పాఠశాల పరిసరాలను పరిశుభ్రం చేయాలని పిచ్చి మొక్కలను పూర్తిస్థాయిలో తొలగించాలని, వర్షపు నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని అన్నారు.
కోటి మంది మహిళలను కోటీశ్వరులు చేయాలని లక్ష్యంతో సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో అనేక కార్యక్రమాలు చేపట్టామని ఇందులో భాగంగా మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ లను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి తెలిపారు.
జిల్లాలలో పెట్రోల్ పంప్ ఏర్పాటుకు అనువైన స్థలాలను ఎంపిక చేయాలని, ఒక పెట్రోల్ పంప్ ఏర్పాటు వల్ల 10 కుటుంబాలు బాగు పడతాయని మంత్రి అన్నారు. మహిళా సంఘాల ద్వారా రైస్ మిల్స్, సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల స్థాపన, ఆర్టీసీ కు అద్దె బస్సులు నడపడం వంటి అనేక కార్యక్రమాల అమలు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.
గ్రామీణ ప్రాంతాలు, గిరిజన ప్రాంతాల్లో మహిళలకు అవగాహన కల్పిస్తూ నూతన మహిళ సంఘాలను ఏర్పాటు చేయాలని, పేదరికం అధికంగా ఉండే ప్రాంతాలలో అవగాహన కల్పిస్తూ మహిళా గ్రూపుల వల్ల కలిగే బెనిఫిట్స్ పై అవగాహన కల్పించాలని అన్నారు. ప్రైవేట్ వడ్డీ వ్యాపారుల దగ్గర రుణాల కోసం మహిళలు పోయే దుస్థితి రాకుండా, జిల్లాలో పూర్తి స్థాయిలో నూతన మహిళా సంఘాలను తయారు చేసి మహిళలను గ్రూపు లలో జాయిన్ చేయాలని అన్నారు.
మహిళా సంఘాల ద్వారా సోలార్ విద్యుత్ ఉత్పత్తి ప్లాంట్ల ఏర్పాటు ప్రక్రియ గాంధీ జయంతి నాటికి పూర్తి చేయాలని అన్నారు. ప్రతి జిల్లాలో మహిళా సంఘాల ద్వారా విద్యుత్ ప్లాంట్ ఏర్పాటు కోసం సబ్ స్టేషన్ పరిధిలో 8 ఎకరాల అనువైన భూమి 10 రోజుల్లో గుర్తించాలని అన్నారు.
సమీక్షలో సీఎస్ కె. రామ కృష్ణారావు మాట్లాడుతూ, ప్రస్తుతం రాష్ట్రంలో బడి బాట కార్యక్రమం నడుస్తుందని, ప్రతి ప్రభుత్వ పాఠశాలలో విద్యా సంవత్సరం ప్రారంభంలో తీసుకోవాల్సిన చర్యలు సంపూర్ణంగా చేపట్టాలని అన్నారు. విద్యార్థుల మీద, ఉపాధ్యాయుల జీతాలు పట్ల, పాఠశాలల మౌలిక వసతుల కల్పన కోసం ప్రభుత్వం భారీ ఎత్తున నిధులు ఖర్చు చేస్తుందని, సంపూర్ణంగా వినియోగం లోకి రావాలని అన్నారు.
100 శాతం పిల్లలు బడులలో ఎన్ రోల్మెంట్ కల్గి ఉండాలని అన్నారు. బడికి వచ్చే పిల్లలకు నాణ్యమైన విద్య అందేలా పటిష్ట కార్యాచరణ అమలు చేయాలని అన్నారు. వేసవి సెలవులలో జిల్లా కలెక్టర్ల సహకారంతో రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న దాదాపు లక్షా 12 వేల ఉపాధ్యాయులకు 5 రోజుల పాటు నూతన బోధన పద్ధతుల పై శిక్షణ అందించామని అన్నారు.
10వ తరగతి పూర్తిగా సాధించిన విద్యార్థులు తప్పనిసరిగా పై చదువులు చదివేలా జిల్లా కలెక్టర్లు ప్రత్యేక చొరవ చూపాలని సీఎస్ సూచించారు. పాఠశాలలు ప్రారంభించిన మొదటి రోజే పాఠ్య పుస్తకాలు, ఏక రూప దుస్తుల పిల్లలకు పంపిణీ చేసేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు.
బడి బాట కార్యక్రమం ద్వారా ఇంటింటికి వెళ్ళి ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సదుపాయాలు, ఏఐ టూల్స్ ద్వారా అందిస్తున్న ప్రాథమిక విద్య, డిజిటల్ తరగతులు, పాఠశాలల్లో వచ్చిన మార్పులను వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలల్లో అడ్మిషన్స్ పెంచాలని అన్నారు. స్వశక్తి మహిళా సంఘాలతో ప్రత్యేక సమావేశంలో నిర్వహించే ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల ఎన రోల్మెంట్ గురించి చర్చించాలని అన్నారు.
ప్రభుత్వ పాఠశాలల్లో 20 లక్షల పైగా విద్యార్థులు చదువుతున్నారని, పిల్లలు ఏం నేర్చుకుంటున్నారు బడులలో అనే అంశం పట్ల మనం మరింత మెరుగ్గుపర్చుకోవాల్సి ఉంటుందని అన్నారు. తొలిమెట్టు కార్యక్రమం మరింత సమర్థవంతంగా అమలు చేయాలని, దీని పై కలెక్టర్ ప్రత్యేక శ్రద్ధ వహించి రెగ్యులర్ గా తనిఖీలు చేయాలని సీఎస్ ఆదేశించారు.
2047 నాటికి 3 ట్రిలియన్ డాలర్ల ఆర్థిక వ్యవస్థగా తెలంగాణను రూపొందించాలని పెట్టుకున్న లక్ష్యం
నెరవేరాలంటే మహిళలను భాగస్వామ్యం చేయడం చాలా కీలకమని సీఎస్ పేర్కొన్నారు. ఇందిరా మహిళా శక్తి కార్యక్రమం క్రింద వివిధ వాణిజ్య వ్యాపార యూనిట్ల మహిళలచే గ్రౌండింగ్ చేయాల్సి ఉంటుందని అన్నారు.
ప్రభుత్వ పాఠశాలల ఏకరూప దుస్తులు కుట్టిన మహిళలందరికి కుట్టు కూలీ 75 రూపాయల ప్రభుత్వం విడుదల చేసిందని, ఈ నిధులను సంబంధిత మహిళలకు త్వరగా చేరేలా చూడాలని అన్నారు. 110 కోట్ల రూపాయలతో 22 నూతన జిల్లాలో ప్రభుత్వం ఇందిరా మహిళా శక్తి భవనాలను నిర్మిస్తుందని, వీటిలో ప్రభుత్వం 19 కోట్ల రూపాయల విడుదల చేసిందని, కలెక్టర్లు స్థానిక పంచాయతీ రాజ్ శాఖ అధికారులతో రివ్యూ నిర్వహించి పనులు వేగవంతం చేయాలని, నవంబర్ 19 నాటికి ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణం పూర్తి కావాలని అన్నారు.
నారాయణపేట జిల్లాలో మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ పంప్ ఏర్పాటు చేశామని , అదే విధంగా అన్ని జిల్లాలలో పెట్రోల్ పంప్ ఏర్పాటు చేసేందుకు కలెక్టర్ అనుకూలంగా ఉన్న 6 నుంచి 10 గుంటల భూమి గుర్తించాలని అన్నారు.
ఈ సమావేశంలో డిఆర్డీవో సన్యాసయ్య, జిల్లా సంక్షేమ అధికారి కె. రాంగోపాల్ రెడ్డి, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, అదనపు డిఆర్డీవో నూరొద్దీన్, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## అన్నారుగూడెంలో ఇందిరమ్మ ఇండ్ల పట్టాలు పంపిణీ చేసిన అధికారులు, ఇందిరమ్మ కమిటీ సభ్యులు..



తల్లాడ జూన్ 9 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:
తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామంలో ప్రభుత్వం ఎంతో ప్రతిష్టాత్మకంగా పేదల సొంతింటి కలను తీర్చాలనే నేపథ్యంలో మంజూరు చేసిన ఇందిరమ్మ ఇండ్ల పట్టాలను సోమవారం లబ్ధిదారులకు అందించారు. గ్రామ కార్యదర్శి వెంకటేశ్వర్లు, ఇందిరమ్మ కమిటీ ప్రతినిధులు గోవిందు శ్రీనివాసరావు, మారెళ్ళ మల్లికార్జునరావు, తుమ్మలపల్లి రమేష్, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్, గోవిందు శ్రీనివాసరావు ట్రాక్టర్, పొన్నం కృష్ణయ్య, దుగ్గినేని వెంకటయ్య చేతుల మీదుగా అందించారు. గ్రామంలో సుమారు 40 మంది పేదలకు పట్టాలు అందించారు. అనంతరం రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి నాయకులు, లబ్ధిదారులు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ ఇంటి నిర్మాణాలను త్వరత గతిన పూర్తిచేసుకుని గృహప్రవేశాలకు సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో స్థానిక నాయకులు గోవిందు సురేష్, గోగుల రాఘవ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాతను కలిసిన తల్లాడ ఆర్యవైశ్యులు..

తల్లాడ జూన్ 9 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్:తెలంగాణ రాష్ట్ర ఆర్యవైశ్య కార్పొరేషన్ చైర్మన్ కాల్వ సుజాతను తల్లాడ మండల ఆర్యవైశ్య సంఘం నాయకులు కలిశారు. ఆదివారం రాత్రి ఖమ్మంలో జరిగిన ఆర్యవైశ్య సంఘం జిల్లా నూతన కమిటీ ప్రమాణ స్వీకారమహోత్సవానికి ఆమె ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా తల్లాడ ఆర్యవైశ్యులు ఆమెను మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఆమెకు వినతి పత్రాన్ని అందించారు. ఆర్యవైశ్యుల్లో పేదలు ఉన్నారని, వారికి కూడా ప్రభుత్వ పథకాలు వచ్చే విధంగా చూడాలని విజ్ఞప్తి చేశారు. ఇందిరమ్మ ఇల్లు, రాజీవ్ యువ వికాసం తదితర పథకాలు కూడా పేదలకు వచ్చే విధంగా చూడాలన్నారు. దీనికి స్పందించిన ఆమె ఈ విషయాన్ని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం రాష్ట్ర నాయకులు కేతేపల్లి భాస్కర్ రావు, జిల్లా కార్యదర్శి ధారా శ్రీనివాసరావు, నంబూరు కనకదుర్గ ప్రసాద్, తల్లాడ ఆర్యవైశ్యులు ఉన్నారు.

జిల్లా అధ్యక్షులు పసుమర్తి చందర్ రావును సన్మానించిన తల్లాడ ఆర్యవైశ్యులు..
ఆర్యవైశ్య సంఘం ఖమ్మం జిల్లా అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన పసుమర్తి చందర్ రావును తల్లాడ ఆర్యవైశ్యులు ఆదివారం రాత్రి ఖమ్మంలో సన్మానం చేశారు. నూతన అధ్యక్షులుగా నియామకమైన సందర్భంగా ఆయనను శాలువాలతో సన్మానించి ప్రత్యేక శుభాకాంక్షలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్యులు దారా విష్ణు మోహన్ రావు, జవ్వాస్ నాగేష్, మిట్టపల్లి కృష్ణ, దారా శ్రీనివాసరావు, తల్లాడ మండల ఆర్యవైశ్యులు పాల్గొన్నారు.



## తరతరాల నుంచి వస్తున్న భూమికి అడ్డం ఎందుకు.?



సి కే న్యూస్ ఇల్లందు నియోజకవర్గ ప్రతినిధి , ( వెంకటేష్)జూన్ 09,టేకులపల్లి మండలంలోని తడికలపూడి గ్రామానికి చెందిన ఊకే పిచ్చయ్య, ఊకే చక్రవర్తి అన్నదమ్ముల భూమిని అదే కుటుంబానికి సంబంధించిన వ్యక్తులు ఐదు తరాల తర్వాత ఆ భూమి మాది అంటూ అడ్డం వచ్చి ఇబ్బందులు పెడుతున్నారని వారు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మాన్యువల్ పానీ, ఆన్లైన్ పాని ఈ రెండు మా పేరు మీద ఉన్నాయి. గతంలో కూడా మాకు చెప్పకుండా మా చేలో ఉన్నటువంటి జమాల్ చెట్లను కూడా ఇబ్బంది పెట్టేందుకు వారు తీయించారు. ఈ భూమి మాది మా తాతకు కూడా ఇందులో వాటా ఉంది అని ఊకే అర్జున్, ఊకే రమేష్ కావాలని మా వద్ద భూమిని కజేయడం కోసం కుట్రలు పన్నుతున్నారని ఊకే పిచ్చయ్య, ఊకే చక్రవర్తి తెలిపారు. ముమ్మాటికి మా భూమిని కాజేయడానికి ప్రయత్నిస్తున్నారని ఊకే కుటుంబం సభ్యులు ఆరోపిస్తున్నారు.

# బీసీలు సామాజికంగా ఎదగాలి

- బీసీ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి జువ్వు సుధాకర్
- కొందుర్గు మండల మహిళా అధ్యక్షురాలు వీరపురం అనిత ఆధ్వర్యంలో వెంకిర్యాల గ్రామంలో మహిళా గ్రామ కమిటీ ఎన్నిక
- ముఖ్యఅతిథిగా పాల్గొన్న బీసీ సేన జిల్లా ప్రధాన కార్యదర్శి సుధాకర్, షాద్ నగర్ అసెంబ్లీ నియోజకవర్గం అధ్యక్షురాలు బాస వరలక్ష్మి ఫరూక్ నగర్ మండల అధ్యక్షుడు మేకల వెంకటేష్



**సి కే న్యూస్ షాద్ నగర్:జూన్ 9:** రంగారెడ్డి జిల్లా కొందుర్గు మండలం మహిళ అధ్యక్షురాలు ఈరపురం అనిత గౌడ్ ఆధ్వర్యంలో ఎంకిర్యాల గ్రామంలో మహిళ కమిటీ సమావేశం కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగింది.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శి జివ్వు సుధాకర్,షాద్ నగర్ నియోజకవర్గం మహిళ అధ్యక్షురాలు బాస వరలక్ష్మి ఫరూఖ్ నగర్ మండలం అధ్యక్షులు మేకల వెంకటేష్ పాల్గొన్నారు.

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బీసీలు విద్య, వైద్య, ఉద్యోగ సామాజిక,రాజకీయ రంగాలలో ఎదగాలన్నారు రాష్ట్ర జనాభాలో 60 శాతం బీసీలు ఉన్నప్పటికీ బీసీలకు సామాజిక న్యాయం జరగడంలేదని అభిప్రాయం వ్యక్తం చేశారు బీసీల హక్కుల కొరకు ఐకమత్యంగా పోరాడాలన్నారు.అందుకే బీసీ సేన గ్రామ గ్రామాన మండల నియోజకవర్గ స్థాయిలో కమిటీలను ఏర్పాటు చేసి బీసీల బలోపేతానికి కృషి చేస్తుందన్నారు.అనంతరం మహిళా గ్రామ కమిటీ ఏర్పాటు చేయడం జరిగింది.

వెంకిర్యాల గ్రామ మహిళా గ్రామ కమిటీ అధ్యక్షురాలుగా చక్కెర యాదమ్మ ముదిరాజ్,ఉపాధ్యక్షురాలుగా వడ్ల కవిత,ప్రధాన కార్యదర్శిగా చాకలి లలిత,కార్యదర్శిగా మాధవి గౌడ్,కోశాధికారిగా కటిక పుష్ప, సహాయ కార్యదర్శిగా సాలె పార్వతమ్మ లను ఎన్నుకొని నియామక పత్రం అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ మహిళలు భారీ ఎత్తున పాల్గొన్నారు.

# సోలిపూర్ గ్రామంలోనీ ప్రభుత్వ మరియు గ్రామకంఠ భూములను పూర్తి సర్వే చేసి వాటికి రక్షణ కల్పించండి


**సోలిపూర్ గ్రామస్తులు సింగపాగ జంగయ్య, సింగపాగ శ్రీశైలం**




**సి కే న్యూస్ :**సోలిపూర్ గ్రామంలో ప్రభుత్వ మరియు గ్రామకంఠ భూములను పూర్తి సర్వే చేసి వాటికి రక్షణ కల్పించాలని తేది:03/03/2025 నాడు రంగారెడ్డి జిల్లా కలెక్టర్ కార్యాలయంలోని ప్రజావాణిలో ఫిర్యాదు చేసిన నేటి వరకు ఎటువంటి స్పందన లేకపోవడంతో మళ్లీ ఈరోజు తేది:09/03/2025న రంగారెడ్డి జిల్లా ప్రజావాణిలో మళ్లీ ఫిర్యాదు చేసిన సోలిపూర్ గ్రామస్తులు సింగపాగ జంగయ్య, సింగపాగ శ్రీశైలం ఈ సందర్భంగా సింగపాగ జంగయ్య, సింగపాగ శ్రీశైలం, మాట్లాడుతూ రంగారెడ్డి జిల్లా, ఫరూఖ్ నగర్, మండలం సోలిపూర్ గ్రామం (ప్రస్తుతం షాద్ నగర్ మున్సిపాలిటీ 5 వార్డు) శివారులో సర్వే నెంబర్ 01,102, ప్రభుత్వ,గ్రామకంఠ భూమిని కొంతమంది ఆక్రమించి గేదెల షెడ్డు నిర్మాణాలు మరియు అక్రమ ఇంటి నిర్మాణాలు చేయుటకు ప్రయత్నిస్తున్నారు.అంతేకాకుండా సర్వేనెంబర్ 98,99,100,100/ఆ,101, గల భూమిలో కొందరు నూతనంగా వెంచర్ ఏర్పాటు చేస్తున్నారు.అయితే అట్టి వెంచర్ నిర్వాహకులు గ్రామంలోని కొందరి భూఅక్రమదారుల అండతో వెంచర్ భూమికి అనుకొని ఉన్న ప్రభుత్వ గ్రామకంఠ భూమిని కొంత భాగం ఆక్రమించుకొని ప్రభుత్వానికి ఇచ్చే 10 శాతం భూమిని ఈ ప్రభుత్వ మరియు గ్రామకంఠం భూమిలో చూపించే అవకాశాలు ఉన్నాయి కాబట్టి ప్రభుత్వ మరియు గ్రామ కంఠభూమి ఎంత ఉన్నదో పూర్తిగా సర్వే చేసి వాటికి హద్దులు పాతలని తేది:-04/07/2024 నాడు ఫరఖ్ నగర్ మండల %వీ=వా%, సర్వేయర్ గారికి దరఖస్తు చేయగా 04/12/2024 మండల సర్వేయర్ గారు మా గ్రామానికి వచ్చి ప్రభుత్వ మరియు గ్రామకంఠ భూమి సర్వేచేసి కొన్నిచోట్ల హద్దురాళ్లు పాతి కొన్నిచోట్ల సర్వే రాళ్లను పాతకుండా వెళ్లిపోయినారు మండల సర్వేయర్ ప్రభుత్వ మరియు గ్రామకంఠ భూమిలను సర్వే చేసిన రిపోర్ట్స్ ఇంత వరకు ఇవ్వలేదు సర్వే నెంబర్ 102,లో మదిగొని కుంట సర్వే నెంబర్ 101,102, భూమిని సర్వే చేసి హద్దులు పాతినప్పటికీ ప్రభుత్వం గ్రామకంఠ భూముల దౌర్జన్యంగా మాదిగోని కుంట భూమిని అక్రమంగా ఆక్రమించారు వీరందరూ రాజకీయ పలుకుబడి గతంలో సోలిపూర్ గ్రామ పంచాయతీగా ఉన్నప్పుడు వీరందరూ సర్పంచిగా ఉప సర్పంచ్ గా వివిధ రాజకీయ పదవులు అనుభవించిన వారే ఇందులో (ఒకరు రెవెన్యూ డిపార్ట్మెంట్ లో ఉద్యోగంలో ఉండి కీలక పాత్ర పోషించి) సోలిపూర్ గ్రామంలో ప్రభుత్వ గ్రామకంఠ భూములతో పాటు సోలిపూర్ గ్రామ శివారులోని అన్ని భూములన్నిటికీ మూల కారణం పై తెలిపిన వ్యక్తిలే ఇన్ని ఆరోపణలు చేస్తున్నప్పటికీ ఇంత కూడా స్పందన లేదంటే వాళ్లు నిజంగానే ప్రభుత్వ గ్రామకంఠ భూమును అక్రమంగా ఆక్రమించుకున్నది నిజం అవుతున్నది నిజంగా మీపట్ట భూములు అయితే ఈ ప్రభుత్వ గ్రామకంఠ భూములను సర్వే చేసిన సర్వేర్ పై ఎందుకు కలెక్టర్ కార్యాలయంలో ఫిర్యాదు చేస్తారు అంటే మీరు అక్రమంగా ఆక్రమించుకున్నది నిజమే అని ఒప్పుకుంటున్నారు కదా అందుకే సింగపాగ జంగయ్య సింగపాగ శ్రీశైలం ప్రజావాణిలో ఫిర్యాదు చేశారు.

# ప్రజా అవసరాలను ఎజెండాగా, చట్టాలుగా మార్చి పాలన చేస్తున్నాం....





- డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు
- రాబోయే సంవత్సర కాలానికి గౌడ సంఘ కమ్యూనిటీ భవనం పూర్తి చేయాలి
- దేశానికి ఆదర్శంగా నిలిచేలా కుల సర్వే నిర్వహణ
- గౌడ సంఘ కమ్యూనిటీ హాల్ నిర్మాణ శంకుస్థాపన కార్యక్రమంలో పాల్గొన్న డిప్యూటీ సిఎం., రాష్ట్ర మంత్రులు పొన్నం, పొంగులేటి

**సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం, జూన్ -09:**ప్రజా అవసరాలను ఎజెండాగా, చట్టాలుగా మార్చి పాలన చేస్తున్నామని డిప్యూటీ సి.ఎం. భట్టి విక్రమార్క మల్లు అన్నారు.

సోమవారం డిప్యూటీ సీఎం, ఆర్థిక, ఇంధన శాఖల మంత్రివర్యులు భట్టి విక్రమార్క మల్లు రాష్ట్ర బిసి సంక్షేమం, రవాణా శాఖ మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్, రాష్ట్ర రెవెన్యూ, హౌజింగ్, సమాచార పౌరసంబంధాల శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి, ఇతర ప్రజా ప్రతినిధులతో కలిసి రఘునాథపాలెంలో నిర్మించనున్న గౌడ సంఘ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన చేసి, ఏర్పాటు చేసిన సభలో పాల్గొనీ జ్యోతి ప్రజ్వలన చేసి, సర్దార్ సర్వాయి పాపన్న గౌడ్ చిత్ర పటానికి పూలమాలలు వేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ సందర్భంగా డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు మాట్లాడుతూ గతంలోని పెద్దలు ముందు చూపుతో రాష్ట్ర నలు వైపులా నుంచి వచ్చే పేద విద్యార్థుల కోసం హైదరాబాద్



హిమాయత్ నగర్ లో కట్టిన గౌడ హాస్టల్ అనేక మంది మేధావులను తయారు చేసిందని అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో అటువంటి భవన నిర్మాణానికి శంకుస్థాపన చేయడం సంతోషంగా ఉందని ఇది భవిష్యత్తు తరాలకు చాలా ఉపయోగ పడుతుందని అన్నారు.

సర్వాయి పాపన్న గౌడ్ వరంగల్ కు 40 కిలో మీటర్ల దూరంలో ఉన్న చిన్న ఊరీలో సామాన్య కుటుంబంలో పుట్టి సమాజాన్ని ప్రభావితం చేసి రాజుగా పాపన్న గౌడ్ ఎదిగారని, గోల్కొండ కోటను కొల్లగొట్టి రాజుగా పాలించగలనని స్ఫూర్తిని అందించారని తెలిపారు. బ్రిటిష్ చరిత్ర కారుడు సర్వాయి పాపన్న గౌడ్ చరిత్రను మనందరికి అందించారని తెలిపారు. నేడు రాష్ట్రంలో ఇందిరమ్మ రాజ్యం పాలన సాగుతుందని, ప్రజల అవసరాలను ఎజెండాగా, చట్టాలుగా మార్చి పాలన కొనసాగిస్తున్నట్లు డిప్యూటీ సీఎం తెలిపారు.

రాష్ట్రంలో ఉన్న వనరులు, సంపద అత్యంత వెనుకబడిన వర్గాల ప్రజలకు దామాషా పద్ధతిలో అందించాలని రాహుల్ గాంధీ ఆలోచన మేరకు మన తెలంగాణ రాష్ట్రం నుంచి ప్రారంభించి, చిన్న పొరపాటు కూడా జరగకుండా కుల సర్వే అతి తక్కువ సమయంలో విజయవంతంగా పూర్తి చేశామని అన్నారు.

రాష్ట్రంలో శాస్త్రీయ బద్దంగా సర్వే చేసి శాసనసభ ద్వారా బలహీన వర్గాల ప్రజలకు స్థానిక సంస్థల 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ చట్టం చేసి కేంద్రానికి పంపించామని అన్నారు. తప్పనిసరి పరిస్థితుల్లో చివరికి దేశ ప్రధాని నరేంద్ర మోడీ కూడా చేస్తామని ప్రకటించాల్సిన పరిస్థితి తెలంగాణ ప్రభుత్వం తీసుకొని వచ్చిందని అన్నారు.

వనరులు దామాషా పద్ధతిలో పంచే పద్ధతి భవిష్యత్తులో బడ్జెట్లో కేటాయిస్తామని, కేటాయించిన నిధులను నిష్పక్షపాతంగా ఖర్చు చేయడం జరుగుతుందని అన్నారు. సంవత్సర కాలంలో గౌడ కులస్తుల కమ్యూనిటీ భవన నిర్మాణంతో పాటు కోచింగ్ సెంటర్ ఏర్పాటు చేస్తామని డిప్యూటీ సీఎం తెలిపారు.

కార్యక్రమంలో మంత్రివర్యులు పొన్నం ప్రభాకర్ మాట్లాడుతూ ఎల్లమ్మ తల్లి ఆశీస్సులతో నేడు గౌడ సంఘ కమ్యూనిటీ భవన నిర్మాణం పనులకు శంకుస్థాపన చేసుకున్నామని అన్నారు. ఖమ్మం జిల్లాకు సంబంధించిన లోక్ సభ, రాజ్యసభ సభ్యులు, మంత్రులు పొంగులేటి, తుమ్మల చెరో 50 లక్షల రూపాయలు, ఉప ముఖ్యమంత్రి కోటి రూపాయలు గౌడ కమ్యూనిటీ భవనానికి మంజూరు చేయాలని మంత్రి పొన్నం ప్రభాకర్ విజ్ఞప్తి చేశారు.

గతంలో పార్లమెంట్ సభ్యునిగా ఉన్నప్పుడు గౌడ హాస్టల్ 6 కోట్ల రూపాయలతో నిర్మించామని, యాదగిరిగుట్ట దగ్గర 60 గదులతో గౌడ భవన్ ట్రస్ట్ నిర్మించిందని తెలిపారు. వేములవాడ ఆలయ సమీపంలో 45 రూములతో సత్రం నిర్మిస్తున్నామని, జోగులాంబ, కొమురవెల్లి ఆలయాల వద్ద స్థల సేకరణ జరుగుతుందని మంత్రి తెలిపారు. భద్రాచలం ఆలయం వద్ద కూడా గౌడ సత్రం నిర్మించేందుకు సహకరించాలని కోరారు.

కులవృత్తిని కాపాడుకోవడంతో పాటు పిల్లలను చదువు వైపు కూడా ప్రోత్సహించాలని, విద్య తోటే అన్ని సమస్యలకు పరిష్కారం లభిస్తుందని అన్నారు. తాటి చెట్లు ఎక్కేవారి ప్రాణాల రక్షణ కల్పించేందుకు కాటమయ్య రక్షక కిట్ లనుపంపిణీ చేశామని మంత్రి గుర్తు చేశారు.

వన మహోత్సవం కార్యక్రమం క్రింద ఆదాయం సమకూర్చే తాటి, ఈత, ఖర్జూర మొక్కలను నాటేందుకు చర్యలు తీసుకుంటున్నామని, ప్రస్తుత సీజన్ లో 40 లక్షల ఈత మొక్కలు,5 లక్షల తాటి మొక్కలు నాటేందుకు సిద్ధంగా ఉన్నాయని వీటిని ప్రతి ఊరిలో ప్రభుత్వ స్థలంలో కాలువల వెంబడి పెద్ద ఎత్తున నాటాలని, నాటిన ప్రతి మొక్క సంరక్షణకు చర్యలు తీసుకోవాలని మంత్రి పిలుపునిచ్చారు.

ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ వర్గాలకు సామాజిక న్యాయం కల్పించే దిశగా ప్రజా పాలన జరుగుతుందని అన్నారు. కుల గణన జరిగిన తర్వాత మంత్రివర్గ విస్తరణ లో వెనుకబడిన వర్గాల వారికి అవకాశం దక్కిందని మంత్రి తెలిపారు.

మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ గౌడ కమ్యూనిటీ భవన నిర్మాణం కార్యక్రమంలో తనను భాగస్వామ్యం చేసినందుకు ధన్యవాదాలు తెలిపారు. గౌడ కమ్యూనిటీ భవనానికి పార్లమెంట్ సభ్యునిగా ఉన్నప్పుడు 10 లక్షలు ఇస్తానని మాట ఇచ్చానని, ఇప్పుడు ఐదు రెట్లు ఇవ్వమని కోరారని, తప్పకుండా అవసరమైతే అధికంగా కూడా తన తరఫున కేటాయించి పూర్తి చేసే బాధ్యత తీసుకుంటున్నట్లు మంత్రి ప్రకటించారు.

ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ మనం పుట్టిన కులాన్ని గౌరవించుకొంటు, ఇతర కులాలను ఎప్పుడు కించపరిచే విధంగా ప్రవర్తించడానికి వీలు లేదని అన్నారు. పేద ప్రజలకు ఉపయోగపడే గౌడ సంఘ కమ్యూనిటీ హాల్ నిర్మాణానికి నేడు నాంది పలకడం సంతోషంగా ఉందని అన్నారు. హైదరాబాద్ లో ఉన్న కొన్ని ఫంక్షన్ హాల్ లో వేడుకలు చూస్తే ఆశ్చర్యంగా ఉంటుందని, కొన్ని కోట్ల రూపాయలు ఖర్చు చేసి వివాహ వేడుకలు జరుపుతున్నారని, పేద ప్రజలకు అతి తక్కువ ఖర్చుతో వివాహం వంటి శుభకార్యాలు నిర్వహించుకునేందుకు వేదికగా ఉండేలా కమ్యూనిటీ హాల్స్ రాబోయే తరాలకు ఉపయోగ పడుతుందని అన్నారు.

హిమాయత్ నగర్ లో ఉన్న గౌడ సంఘ భవనం నిర్మిస్తే నేడు మనకు ఉపయోగ పడుతుందని, అదేవిధంగా మనం నిర్మించే భవనం భవిష్యత్తు తరాలకు ఉపయోగ పడాలని అన్నారు. కులవృత్తులు అంతరించి పోకుండా చూడాల్సిన బాధ్యత మనందరిపై ఉందని అన్నారు. గౌడ వృత్తి చాలా కఠినమైన వృత్తి అని, ప్రతి రోజు సాహసోపేతంగా కుల వృత్తి నిర్వహిస్తారని తెలిపారు.

మైక్రో సాఫ్ట్ సంచాలకులతో చర్చసందర్భంగా ఆయన ఇప్పటికీ వడ్రంగి పని చేస్తున్నారని తెలుసుకున్నానని, మనం ఉన్నత చదువులు చదివినప్పటికీ కులవృత్తిని నిర్లక్ష్యం చేయాల్సిన అవసరం లేదని అన్నారు. ఎంతమంది జనాభా ఉంటే అంత ఫలాలు అందాలనే రాహుల్ గాంధీ నినాదం మేరకు రాష్ట్రంలో కుల సర్వే పరిపూర్ణంగా నిర్వహించామని అన్నారు. శాస్త్రీయ బద్దంగా ఎక్కడా లొసుగులు లేకుండా కుల సర్వే చేశామని అన్నారు . మన కుల సర్వే దేశానికి ఆదర్శంగా నిలిచిందని చివరికి ప్రధానమంత్రి కూడా ముందుకు వచ్చి కులగనను చేస్తానని హామీ ఇచ్చారని తెలిపారు. బీసీలు రాజకీయంగా ఎదిగేందుకు 42 శాతం రిజర్వేషన్ కల్పించామని అన్నారు. గత పాలకులు పేదల సంక్షేమం విస్మరించారని, ప్రజా ప్రభుత్వంలో పేదలకు ఇందిరమ్మ ఇల్లు, సన్న బియ్యం, మహిళలకు ఉచిత ప్రయాణం వంటి అనేక సంక్షేమ పథకాలు అమలు చేస్తుందని, వెనుకబడిన కులాలను అన్ని వర్గాల ప్రజలను ఆదుకోవాలని లక్ష్యంతో పాలన సాగిస్తున్నామని అన్నారు.

రాబోయే సంవత్సరం నాటికి గౌడ కులస్తులు కమ్యూనిటీ భవనం నిర్మాణం పూర్తిచేసే బాధ్యత డిప్యూటీ ముఖ్యమంత్రి, ఖమ్మం జిల్లా మంత్రులపై ఉంటుందని అన్నారు.

సత్తుపల్లి ఎమ్మెల్యే మట్టా రాగమయి మాట్లాడుతూ బీసీ వర్గాలకు పాలనలో సముచిత స్థానం కల్పించామని అన్నారు. రాబోయే రోజులలో బీసీలకు ప్రాతినిధ్యం కల్పించాలనే లక్ష్యంతో 42 శాతం రిజర్వేషన్ కల్పిస్తూ అసెంబ్లీలో నూతన చట్టం ప్రవేశ పెట్టామని అన్నారు. గౌడ సోదరులకు కల్లు తీసే సమయంలో ప్రమాదాలు జరగకుండా ఉండేందుకు కాటమయ్య రక్షక కిట్లను పంపిణీ చేశామని అన్నారు.

వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ మాట్లాడుతూ, గౌడ సంఘం సొసైటీలను తమ ప్రభుత్వ హయాంలో ఏర్పాటు చేశామని అన్నారు. రాజకీయంగా బీసీలు ఎదిగేందుకు ప్రభుత్వం 42 శాతం రిజర్వేషన్లు కల్పించిందని ఎమ్మెల్యే తెలిపారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర హ్యాండిక్రాఫ్ట్ అభివృద్ధి కార్పొరేషన్ చైర్మన్ నాయుడు సత్యనారాయణ గౌడ్, రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వరరావు, మాజీ ఎమ్మెల్సీ బాలసాని లక్ష్మీనారాయణ, తెలంగాణ రాష్ట్ర గౌడ సంఘం అధ్యక్షులు పల్లె లక్ష్మణ్ గౌడ్, గౌడ సంఘం రాష్ట్ర, జిల్లా ప్రతినిధులు, ప్రజా ప్రతినిధులు, ప్రజలు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# పెంచిన బస్ పాస్ రేట్లను వెంటనే తగ్గించాలని డిమాండ్.



**సి కే న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు జూన్ 9.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండలం పరిధిలోని సంగం గ్రామంలో మీడియాతో మాట్లాడుతూ.

ఉచిత బస్సు ప్రయాణం పేరుతో, విద్యార్థుల బస్ పాస్ ల పైన రేట్లు పెంచిన తెలంగాణ సర్కార్ అని భారతీయ జనతా పార్టీ జిల్లా నాయకులు కందుల తానేష్ గౌడ్ సంఘం గ్రామం మీడియా సమావేశంలో మాట్లాడినారు . తెలంగాణ ప్రభుత్వం ఉచిత బస్సు ప్రయాణం పేరుతో తెలంగాణ ఆర్టీసీని నష్టాల్లో నెట్టిందని, ఆ నష్టాన్ని పూడ్చడం కోసం చదువుకునే విద్యార్థుల బస్ పాస్ రేట్లు పెంచిందని వారు ఎద్దేవా చేశారు. తక్షణమే తెలంగాణ కాంగ్రెస్ ప్రభుత్వం పెంచిన బస్ పాస్ రేట్లు తగ్గించకుంటే రానున్న రోజులలో విద్యార్థులతో కలిసి పెద్ద ఎత్తున ఆందోళన కార్యక్రమాలు చేపడతామని పత్రికా ప్రకటనలో వెల్లడించారు.

CK NEWS చంద్ర కాంత్ తెలుగు దినపత్రిక

# మేలుకోకుంటే అంతే సంగతులు

ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఎన్నికలకు నాలుగేళ్లకు ముందే అలెర్ట్ అయినట్లు కనిపిస్తుంది. ఎమ్మెల్యేల పనితీరును గమనించకపోతే అసలుకే ఎసరు వస్తుందని ఆయన గట్టిగా నమ్ముతున్నారు. గత ఎన్నికల్లో కూటమి హవాలో 164 స్థానాల్లో సూపర్ డూపర్ విక్టరీ సాధించినప్పటికీ గత ఏడాదిగా కూటమి పార్టీల నేతల మధ్య సయోధ్య లేకపోవడంతో, కిందిస్థాయిలో ఆశావహులు ఎక్కువగా ఉండటంతో పాటు విభేదాలు మరింతగా ముదిరి వీధిన పడుతుండటంతో మూడు పార్టీలకు తలనొప్పిగా తయారయింది. అన్ని చోట్ల ఆధిపత్య పోరు కనిపిస్తుంది. ఇక ఎమ్మెల్యేల పనితీరు కూడా అంత ఆశాజనకంగా లేదని అందుతున్న నివేదికలను బట్టి తెలుస్తోంది.

### సమస్య అంతా...

ప్రధానంగా ఈసారి ఎన్నికల్లో అత్యధికంగా 88 మంది వరకూ మొదటిసారి ఎమ్మెల్యేలుగా గెలిచారు. మొదటి సారి గెలిచిన ఎమ్మెల్యేలతోనే సమస్య తలెత్తుతోంది. సీనియర్ ఎమ్మెల్యేలు ఉన్నచోట్ల ఈ సమస్య పెద్దగా కనిపించడం లేదు. వారిపై పెద్దగా ఆరోపణలు కూడా రావడం లేదు. ఎందుకంటే వారి అనుభవంతో అనేక విషయాలను బయటకు రాకుండానే సహజంగా జాగ్రత్త పడుతున్నారు. కానీ కొత్తగా ఎన్నికయిన ఎమ్మెల్యేలు మాత్రం నేరుగా రంగంలోకి దిగి బ్యాడ్ నేమ్ ను కొని తెచ్చుకుంటున్నారు. ఇసుక తరలింపు, మద్యం షాపుల వేలంపాటలు, బార్లను కొనసాగించడం, రియల్ ఎస్టేట్ వ్యవహారాల్లో తలదూర్చడం వంటి విషయాల్లో కొత్తగా ఎన్నికయిన ఎమ్మెల్యేల పేర్లు జనం నోళ్లతో నానుతున్నాయి.

### ఎమ్మెల్యేల పనితీరుపై...

ఒకవైపు సంక్షేమ పథకాలు అందలేదని జనంలో అసంతృప్తి ఉన్న నేపథ్యంలో మరొకవైపు అవినీతిని ఎమ్మెల్యేలే దగ్గరుండి ప్రోత్సహిస్తుండటం కూడా ప్రజల్లో పలచనకు కారణమయింది. ఇలాగే ఉపేక్షిస్తే వచ్చే ఎన్నికల్లో దారుణమైన ఫలితాలు చూడాల్సి వస్తుందని చంద్రబాబు తన అనుభవంతో ముందే గుర్తించారు. తాము పరిపాలనలో ఎన్ని సంస్కరణలు, ఎన్ని కీలక నిర్ణయాలు తీసుకున్నప్పటికీ స్థానికంగా ఉండే ఎమ్మెల్యేలు సక్రమంగా లేకపోతే అసలుకే మోసం వస్తుందని భావించిన చంద్రబాబు నాయుడు నాలుగేళ్ల ముందే అప్రమత్తమయ్యారు. అందుకే ఎమ్మెల్యేలను గాడిలో పెట్టేందుకు తన వంతుగా ఆయన ప్రయత్నాలను ప్రారంబిస్తున్నట్లు కనపడుతుంది.

### గట్టిగా వార్నింగ్ ఇచ్చినప్పటికీ...

ఇందులో భాగంగానే చంద్రబాబు నాయుడు మొదటిసారి గెలిచిన ఎమ్మెల్యేలు మరింత బాధ్యతగా పనిచేయాలని గట్టిగా వార్నింగ్ ఇచ్చారు. ప్రజలకు , కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉండాలి.. వన్ టైమ్ ఎమ్మెల్యేలుగా మిగిలిపోకూడదనేది తన ఆలోచన అని నేరుగా చెప్పేశారు. ప్రజలు అన్నీ గమనిస్తారని, జాగ్రత్తగా ఉండాలని, లేకుంటే ఇబ్బందులు పడతారని చంద్రబాబు గట్టిగానే హెచ్చరించినట్లు తెలిసింది. ప్రతి ఆరు నెలలకు ఒకసారి ఎంపీలు, ఎమ్మెల్యేల పనితీరుపై సర్వేలు, నివేదికలు తెప్పించుకునేందుకు చంద్రబాబు సిద్ధమయ్యారు. అంతేకాదు తాను మంచి చేస్తే అభినందిస్తానని, తప్పు చేస్తే దూరం పెడతానని కూడా చెప్పారు. త్వరలోనే ఒక్కో ఎమ్మెల్యేతో ముఖాముఖి భేటీలు నిర్వహించేందుకు కూడా చంద్రబాబు సిద్ధమవుతుండటం చూస్తుంటే కూటమికి డేంజర్ బెల్స్ మోగుతున్నాయని చంద్రబాబుకు కూడా అర్థమయినట్లే కనిపిస్తుంది.

# ఆయుష్షు మూలం మనసులోనే



దీర్ఘాయువు రహస్యం మనసులోనే దాగుందా? 115 ఏళ్ల వయసుతో ప్రపంచంలోనే అతి ఎక్కువకాలం జీవించి ఉన్న మహిళగా రికార్డు సృష్టించిన ఎథెల్ కేటర్‌హ్యామ్ ఇదే సూచిస్తున్నారు. వాదించక పోవటం.. ఎదుటివారు చెప్పింది విన్నా నచ్చింది చేయటమే తన దీర్ఘాయువు సూత్రమన్నది ఆమె నమ్మకం. ఇది మామూలు విషయంగా అనిపించినా ఇందులో ప్రశాంతత, ఆత్మ గౌరవం ధ్వనిస్తుండటం గమనార్హం. భావోద్వేగాల అదుపుతోనే ఇది సాధ్యం. దీనికీ దీర్ఘాయుష్షుకూ సంబంధం ఉంటుండటం మరింత విశేషం.

శారీరకంగా జబ్బులు లేకపోవటమే కాదు. మానసికంగానూ బాగుంటేనే సంపూర్ణ ఆరోగ్యంతో ఉన్నట్టు. అప్పుడే చురుకుగా, హాయిగా జీవితాన్ని ఆస్వాదించగలం. కుటుంబ, సామాజిక సంబంధాలతో ఉన్నతిని సాధించగలం. ఇక్కడే భావోద్వేగాలను అదుపులో పెట్టుకునే నైపుణ్యం ప్రాధాన్యం సంతరించుకుంటోంది. రోజూ మనకు ఎన్నో భావాలు కలుగుతుంటాయి. అవి అంతటితోనే ఆగిపోవు. ఉద్వేగాలనూ కలిగిస్తాయి. అన్నిసార్లూ ఇవి సానుకూలంగానే ఉండకపోవచ్చు. ప్రతికూల భావోద్వేగాలూ మనసును అతలాకుతలం చేస్తుండొచ్చు. ఉదాహరణకు- పరీక్షలో ఫెయిల్ అయ్యారనుకోండి. లేదూ కోరుకున్న ఉద్యోగం దొరకలేదనుకోండి. మనసంతా విచారంతో నిండిపోతుంది. కొందరు దీన్ని తేలికగా తీసుకోవచ్చు. అంతటితోనే ముగింపు పలకొచ్చు. కొందరు విపరీతంగా స్పందించొచ్చు. నిరాశా నిస్పృహలకు లోనుకావొచ్చు. ఇలాంటి ప్రతికూల భావాలను, వీటికి స్పందించే తీరును సమన్వయం చేసుకోవటమే భావోద్వేగ నైపుణ్యం. అంటే భావాలను అర్థం చేసుకొని, వాటిని సమర్థంగా అదుపులో ఉంచుకోవటమన్నమాట. స్వీయ చైతన్యం కలిగుండటం, జీవితంలో ఎదురయ్యే ఆటుపోట్లను ఎదుర్కొనే సామర్థ్యమూ దీనిలోని భాగమే. ఇది మానసిక ఆరోగ్యం మీదే కాదు, శారీరక ఆరోగ్యం మీదా ప్రభావం చూపుతుంది.

### ఆయుర్దాయానికి దన్ను ఇలా..

మనం ఆయుష్షును చాలావరకూ శారీరక ఆరోగ్యంతోనే ముడిపెట్టి చూస్తుంటాం. కానీ మానసిక ఆరోగ్యమూ గణనీయ పాత్ర పోషిస్తుంది. మానసికంగా బాగున్నవారు మరింత ఎక్కువ కాలం.. హాయిగా జీవించే అవకాశమున్నట్టు పరిశోధనలు తెలియజేస్తున్నాయి. ఇందులో భావోద్వేగాలను అదుపులో పెట్టుకునే నైపుణ్యం అడుగడుగునా సాయం చేస్తుంది. ఇంతకీ ఇదెలా ఆయుష్షును పెంచుతుంది?

**ఒత్తిడి దూరం:** భావోద్వేగాల అదుపుతో కార్టిజోల్ వంటి ఒత్తిడి హార్మోన్ల మోతాదులు, ప్రభావాలు తగ్గుతాయి. ఫలితంగా కుంగుబాటు, ఆందోళన, భయాల వంటివీ తగ్గుముఖం పడతాయి. ఇది గుండె, మెదడు వంటి కీలక అవయవాలకూ మేలు చేస్తుంది. తరచూ కుంగుబాటు వంటి వాటికి గురయ్యేవారికి గుండెపోటు, పక్షవాతం ముప్పులు 6 రెట్లు ఎక్కువ. భావోద్వేగాల అదుపుతో వీటి ముప్పు తగ్గుతుంది. పరోక్షంగా ఆయుర్దాయమూ పెరుగుతుంది.

**రోగనిరోధక బలం:** మానసిక దృఢత్వంతో రోగనిరోధక వ్యవస్థ కూడా మెరుగవుతుంది. వీరిలో యాంటీబాడీలను తయారుచేసే టి కణాల వంటివి చురుకుగా పనిచేస్తాయి. అందువల్ల బ్యాక్టీరియా, వైరల్ ఇన్‌ఫెక్షన్ల ముప్పు తక్కువ. ఇన్‌ఫెక్షన్లు దాడిచేసినా సమర్థంగా ఎదుర్కోగలుగుతారు. శారీరకంగా, మానసికంగా ఆరోగ్యంగా ఉన్నవారు జబ్బుల నుంచి 1.14 రెట్లు ఎక్కువ వేగంగా కోలుకుంటున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి.

**వాపు ప్రక్రియ తగ్గుముఖం:** కణ అంతర్గత వాపు ప్రక్రియ (ఇన్‌ఫ్లమేషన్) తగ్గటం మరో ముఖ్య విషయం. దీంతో మధుమేహం, అల్జీమర్స్, క్యాన్సర్ల వంటి జబ్బులు వచ్చే అవకాశమూ తగ్గుతుంది.

**జీవనశైలి:** మానసికంగా బాగున్నవారు వ్యాయామం, ఆరోగ్యకరమైన ఆహారం తినటం వంటి మంచి జీవనశైలిని పాటిస్తుంటారు. ఇది మొత్తంగా ఆరోగ్యాన్నీ మెరుగు పరుస్తుంది.

**సర్దుబాటు సామర్థ్యం:** భావోద్వేగ నైపుణ్యం మూలంగా ఇతరులతో సర్దుకుపోయే స్వభావమూ మెరుగవుతుంది. దీంతో ఇంటా బయటా కలివిడితనం ఇనుమడిస్తుంది. కుటుంబ, స్నేహ సంబంధాలూ పెరుగుతాయి. ఉద్యోగ, వృత్తి, వ్యాపారాల్లో రాణించటంలో ఇవి కీలక పాత్ర పోషిస్తాయి. ఆర్థికంగానూ వృద్ధి సాధిస్తారు. ఇవి మరింత మానసిక దృఢత్వానికీ తోడ్పడతాయి. ఇలా ఇదొక సానుకూల వలయంగా ప్రయోజనం కలిగిస్తుందన్నమాట.

### భావోద్వేగ నైపుణ్యాన్ని సాధించేదెలా?

**అవగాహన:** భావోద్వేగాలను గుర్తించటం, అర్థం చేసుకోవటం చాలా ముఖ్యం. అప్పుడే వీటిని అదుపులో ఉంచుకోవటానికి, పైచేయి సాధించటానికి మార్గం సుగమమవుతుంది. ఉదాహరణకు- ఇంతకుముందు ఎవరి మీదైనా కోపాన్ని ప్రదర్శించినప్పుడు ఎలాంటి అనుభవం ఎదురైంది? వాళ్లు ఎలా బాధపడ్డారు? తమకు ఎంత క్షోభ కలిగింది? అనేవి అవగతమైతే ముమ్ముందు భావోద్వేగాలను అదుపులో పెట్టుకోవటానికి వీలుంటుంది.

**దయ, కరుణ:** మన చేతుల్లో లేనివాటికి చింతిస్తే ప్రయోజనం లేదు. దీంతో భావోద్వేగాలు అదుపు తప్పుతాయి. కాబట్టి తమను తాము దయతో చూసుకోవటం, బలాలు, బలహీనతలను గుర్తించటం.. తమను తాము క్షమించుకోవటం సాధన చేయాలి.

**అన్యోన్య అనుబంధాలు:** ఇవి ఒడుదొడుకుల్లో తమకు ఒకరు తోడున్నారనే భరోసా ఇస్తాయి. ధైర్యంగా ముందుకు సాగేలా ప్రోత్సహిస్తాయి. మానసిక సమతుల్యత చేకూరుస్తాయి. భావోద్వేగాలను నియంత్రించుకునే సామర్థ్యమూ అబ్బుతుంది.

**లక్ష్య సాధన:** జీవితంలో ఏదో ఒక ఆశయం, లక్ష్యం పెట్టుకోవటం.. దాన్ని సాధించటానికి ప్రయత్నిస్తుంటే తృప్తి కలుగుతుంది. పెద్ద పెద్ద లక్ష్యాలే కానక్కర్లేదు. చిన్నవైనా సరే. వీటిని క్రమంగా సాధిస్తుంటే ఆత్మ విశ్వాసం, నిబ్బరం ఇనుమడిస్తాయి.

**ధ్యానం:** గాఢంగా, లయబద్ధంగా శ్వాస తీసుకుంటూ చేసే ప్రాణాయామం, మనసు మీద దృష్టిని నిలిపే ధ్యానం ఎంతో మేలు చేస్తాయి. ఇవి ప్రతికూల ఆలోచనల నుంచి మనసును మళ్లించి సానుకూల భావాలు పెంపొందేలా చేస్తాయి.

**డైరీ రాయటం:** తాము ఎదుర్కొన్న ఘటనలను డైరీలో రాసుకుంటే ఎప్పుడెలా ప్రవర్తించామో అర్థం చేసుకోవటానికి తోడ్పడుతుంది. అసమంజసంగా స్పందించటాన్ని తెలుసుకోవటానికి, ముమ్ముందు అలా ప్రవర్తించకుండా ఉండటానికి దోహదం చేస్తుంది.

**సృజనాత్మక కళలు:** సంగీతం, చిత్ర లేఖనం, చేత్తో బొమ్మలు చేయటం వంటి సృజనాత్మక కళలు మనసులోని భావాలను బయటకు వెల్లడించటానికి, భారం తగ్గటానికి తోడ్పడతాయి. ప్రతికూల భావోద్వేగాలు క్రమంగా సానుకూలంగా మారతాయి.

**సమయ పాలన:** పనులను ఆయా వేళల ప్రకారం చేయటం, సమయాన్ని సమర్థంగా వినియోగించుకోవటం మరో మంచి పద్ధతి. ఇది అనవసరంగా ఆదుర్దా పడకుండా, భావోద్వేగాలు గతి తప్పకుండా చూసుకోవటానికి తోడ్పడుతుంది.

**ఓపెన్ మైండ్:** అవతలివారి కోణాన్ని వినటం వల్ల అభిప్రాయ భేదాలను గుర్తించటానికి వీలవుతుంది. భావోద్వేగాలు అదుపు తప్పకుండా చూసుకోవచ్చు. ఎదుటి వ్యక్తికి కనీస గౌరవం ఇవ్వటం ద్వారా వ్యక్తిగత దూషణలకు దిగకుండా చూసుకోవచ్చు.

# ఆహార నిద్ర



నిద్రలేమి రకరకాల జబ్బులకు దారితీస్తుంది. అందువల్ల కంటి నిండా నిద్ర పట్టేలా చూసుకోవటం తప్పనిసరి. మరి మంచి నిద్ర కావాలంటే? ఆహార అలవాట్లను మార్చుకొని చూడండి. అవును, మన ఆహార అలవాట్లు.. తినే తిండిలోని పోషకాలు, కొవ్వులు, చక్కెర, పీచు వంటివన్నీ నిద్ర తీరుతెన్నుల్లో పాలు పంచుకుంటాయి మరి. కొందరు పడుకోగానే వెంటనే నిద్రలోకి జారుకుంటారు. కొందరికి ఎంత ప్రయత్నించినా ఒక పట్టాన నిద్ర పట్టదు. కొందరు చిన్న అలికిడికే మేల్కొంటే మరికొందరు పెద్ద చప్పుళ్లయినా గాఢంగా నిద్రపోతుంటారు. నిద్ర విషయంలో రకరకాల అంశాలు పాలు పంచుకుంటాయి. వీటిల్లో ఆహార అలవాట్లూ ఒకటి. పడుకునే ముందు కడుపు నిండా తినటం వంటివి నిద్రకు భంగం కలిగిస్తే.. అరటిపండు తింటే కమ్మటి నిద్రకు దోహదం చేస్తుంది. అలాంటి కొన్ని జాగ్రత్తలు ఇవిగో..

### సాయంత్రం వేళ కెఫీన్‌కు దూరం

మగతను వదిలించుకోవటానికో, ఉత్సాహంగా ఉండటానికో చాలామంది కాఫీ, టీ తాగేస్తూనే ఉంటారు. కానీ, వీటిల్లోని కెఫీన్ నిద్ర మీద ప్రభావం చూపుతుందనే విషయం మీకు తెలుసా? అడినోసిన్ అనే రసాయనాన్ని అడ్డుకోవటం ద్వారా కెఫీన్ అప్రమత్తంగా ఉండేలా చూస్తుంది. అసలు విషయం ఏంటంటే పగటిపూట ఒంట్లో పేరుకుపోయే అడినోసిన్ రాత్రిపూట నిద్ర వచ్చేలా చేస్తుంది. కెఫీన్ దీన్ని అడ్డుకోవటం వల్ల రాత్రి నిద్ర పట్టటం కష్టమవుతుంది. కెఫీన్ ప్రభావం సుమారు ఆరు గంటల వరకూ ఉంటుంది. అంటే సాయంత్రం 5 గంటలకు కాఫీ, టీ తాగితే దాని ప్రభావం రాత్రి 11 గంటల వరకు ఉంటుందన్నమాట. ఇది రాత్రి నిద్ర తగ్గేలా చేస్తుంది. పడుకోవటానికి ఆరు గంటల ముందు 400 మి.గ్రా. కెఫీన్ తీసుకున్నవారిలో మొత్తంగా గంట నిద్ర తగ్గుతున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి.

కాబట్టి నిద్ర పట్టక సతమతమయ్యేవారు సాయంత్రం వేళల్లో కెఫీన్‌తో కూడిన టీ, కాఫీ, కూల్‌డ్రింకుల వంటివి తాగకపోవటం మంచిది.

### ట్రిప్టోఫాన్ వరం

కంటి నిండా నిద్ర పట్టటానికి ట్రిప్టోఫాన్ బాగా ఉపయోగపడుతుంది. ఇదొక అమైనో ఆమ్లం. ఆహారం నుంచి లభించే ఇది మెదడులో సెరటోనిన్, మెలటోనిన్‌గా మారుతుంది. ఈ రసాయనాలు నిద్రలో కీలక పాత్ర పోషిస్తాయి. త్వరగా నిద్ర పట్టడానికే కాకుండా రాత్రంతా గాఢంగా నిద్రపోవటానికీ మెలటోనిన్ తోడ్పడుతుంది. మనకు ఆనందం, సంతోషం కలగటానికి దోహదం చేసే సెరటోనిన్ నిద్ర-మెలకువల తీరునూ నియంత్రిస్తుంది.

అరటిపండు, బాదం, జీడిపప్పు, పిస్తా, బార్లీ, దంపుడు బియ్యం, చియా గింజలు, పప్పులు, గుమ్మడి విత్తనాలు, సాల్మన్ చేపలు, టోఫు, అక్రోట్లు, పాలు, పెరుగు, గుడ్డు తెల్లసొన వంటి వాటి నుంచి ట్రిప్టోఫాన్ దండిగా లభిస్తుంది. అలాగని ఇవి వెంటనే నిద్ర ముంచుకొచ్చేలా చేస్తాయని కాదు. వీటిని ఆహారంలో ఒక భాగం చేసుకుంటే క్రమంగా మంచి ఫలితం కనిపిస్తుందన్న మాట.

### పండ్లు, కూరగాయల మేలు

నిద్ర బాగా పట్టేలా చూసుకునే మార్గాల్లో ఒకటి పండ్లు, కూరగాయలు మరింత ఎక్కువగా తినటం. వీటిల్లో సెరటోనిన్, మెలటోనిన్‌తో పాటు మెగ్నీషియం, విటమిన్ బి6, ఫోలేట్ వంటి సూక్ష్మ పోషకాలూ దండిగా ఉంటాయి. ఇవన్నీ నిద్ర బాగా పట్టటానికి తోడ్పడేవే. వీటితో పీచు కూడా దండిగా లభిస్తుంది. అధిక పీచుతో కూడిన ఆహారం తీసుకునేవారు మరింత గాఢంగా నిద్ర పోతున్నట్టూ పరిశోధనలు చెబుతున్నాయి. బాగా శుద్ధి చేసిన పిండి పదార్థాలు, చక్కెరలు తీసుకున్న స్త్రీలు నిద్రలేమి సమస్యతో బాధపడుతున్నట్టు వెల్లడైంది. అందువల్ల ఆహార ఉత్పత్తులు, తీపి పదార్థాలు, పానీయాలకు బదులు ఇలాంటి సహజ పదార్థాలు తీసుకోవటం మంచిది.

అరటిపండ్లు, చెర్రీ, అనాస, పాలకూర, టమోటాల్లో పీచు, సంక్లిష్ట పిండి పదార్థాలు, సెరటోనిన్, మెలటోనిన్, మెగ్నీషియం, విటమిన్ బి6 వంటివి దండిగా ఉంటాయి.

### నిద్రకు ముందు మద్యం వద్దు

కొంతమంది రాత్రిపూట మద్యం తాగితే మంచి నిద్ర పడుతుందని భావిస్తుంటారు. కానీ, దీంతో ముంచుకొచ్చే మత్తు తాత్కాలికమే. మద్యం మొదట్లో మత్తును కలిగించినా ఆ తర్వాత నిద్రకు ఆటంకం కలిగిస్తుంది. మధ్యలో మెలకువ వచ్చేలా చేస్తుంది. ఇలా గాఢ నిద్రకు భంగం కలిగిస్తుంది.

ఒకవేళ అంతగా అలవాటుంటే పడుకోవటానికి ముందు తాగకుండా చూసుకోవాలి. పడుకునే వేళకు శరీరంలోంచి దీని ప్రభావం తొలగిపోయేంత సమయం ఇవ్వాలి. మద్యంతో నిద్ర దెబ్బతింటున్నట్టు ఇప్పటికే గమనిస్తే మోతాదును తగ్గించుకోవటానికైనా ప్రయత్నించాలి. అంటే మద్యం అలవాటును మొత్తంగా మానెయ్యటం సాధ్యం కాకపోతే తాగే సమయం, మోతాదులనైనా మార్చుకోవటం మంచిదన్నమాట.

### కడుపు కాస్త ఖాళీగా..

పడుకునే ముందు కడుపు నిండా తింటే నిద్రకు భంగం కలిగే అవకాశముంది. రాత్రిపూట జీర్ణక్రియ మందగిస్తుంది మరి. పడుకునేముందు ఎక్కువగా తింటే సరిగా జీర్ణం కాదు. తిన్న తర్వాత వెల్లకిలా పడుకోవటం మూలంగా ఛాతీలో మంట, గొంతులోకి ఆమ్లం ఎగదన్నుకు రావటం వంటి సమస్యలూ తలెత్తుతాయి. ఇవీ నిద్రకు ఆటంకం కలిగిస్తాయి.

కాబట్టి రాత్రిపూట కడుపు కాస్త ఖాళీగా ఉంచుకోవటం మంచిది. అలాగే తిన్న వెంటనే పడుకోకుండా చూసుకోవాలి. రెండు, మూడు గంటలైనా వ్యవధి ఇవ్వాలి. కాస్త అటూఇటూ తిరగాలి. వీలైనంత వరకూ రాత్రి 8 గంటలలోపు భోజనం చేస్తే మంచిది. తిన్నది కాస్త జీర్ణం అయ్యాక పడుకుంటే నిద్ర బాగా పడుతుంది.

CK NEWS చంద్రకాంత్ తెలుగు దినపత్రిక
మంగళవారం | తెలంగాణ
10 జూన్ 2025
cknews@gmail.com

Follow: @cknews


కాజల్ అగర్వాల్ ఈ డ్రెస్ లో టెంపరేచర్ పెంచింది

# ఆ సినిమా తమన్నాకి లాభమే కానీ..?



సినిమాల్లోకి వచ్చి రెండు దశాబ్దాలు అవుతున్నా ఇప్పటికీ తమన్నా లీడ్ రోల్ ఛాన్స్ లు అందుకుంటుంది అంటే ఆమె టాలెంట్ ఏంటన్నది అర్థం చేసుకోవచ్చు. కెరీర్ లో ఒకప్పుడు స్టార్స్ తో నటించి సత్తా చాటిన తమన్నా కొన్నాళ్లు బాలీవుడ్ లో కూడా సందడి చేసింది. ఐత్ సౌత్ లో ఆమెకు ఉన్న ఫాలోయింగ్ వేరు. అందుకే ఇక్కడే సినిమాలు చేస్తూ వస్తుంది. సీనియర్ హీరోలతో జత కడుతూ అలరిస్తుంది మిల్కీ బ్యూటీ. ఐతే తమన్నా ఈమధ్యనే ఓదెల 2 సినిమాతో ప్రేక్షకుల ముందుకు వచ్చింది. అశోక్ తేజ డైరెక్షన్ లో తెరకెక్కిన ఈ సినిమాకు కథ, కథనం, డైరెక్షన్ సూపర్ విజన్ అన్నీ తానై ఉన్నాడు సంపత్ నంది. ఈ సినిమా నిర్మాణంలో కూడా అతను భాగమని తెలిసిందే. ఉన్నంతలో ఓదెల 2 మీద మంచి బజ్ ఏర్పరచడమే కాకుండా అలాంటి సినిమాలు ఇష్టపడే ఆడియన్స్ ని మెప్పించేలా చేశారు. ఐతే తమన్నా ఈ సినిమాను చేయడం వల్ల ఆమె ప్లస్సే అయినట్టుగా చెప్పొచ్చు. ఓదెల 2 కమర్షియల్ గా కూడా ఓకే అనిపించేసింది. సో తమన్నాతో ఇలాంటి ప్రయోగాలు చేయొచ్చు అనే విధంగా ఓదెల 2 తో ప్రూవ్ అయ్యింది. ఇప్పటివరకు తమన్నా ఇలా సోలోగా సింగిల్ హ్యాండెడ్ గా సినిమా అటెంప్ట్ చేయలేదు. ఈ తరహా కథలను ఒకప్పుడు అనుష్క చేసింది.. ఈమధ్య సమంత కూడా ఇలాంటి ప్రయత్నాలు చేసి మెప్పించింది. సో ఇప్పుడు తమన్నా కూడా డిఫరెంట్ కథలతో ఫిమేల్ సెంట్రిక్ సినిమాలు చేస్తే ప్రేక్షకులు ఆదరించేలా ఉన్నారు. ఎలాగు కంటెంట్ ఉన్న సినిమాలకు కాస్టింగ్ ఎవరన్నది చూడరు. అక్కడ కొత్త వాళ్లు ఉన్నా ఆడియన్స్ సినిమాను ఎంకరేజ్ చేస్తారు. అదే తమన్నా లాంటి హీరోయిన్ కంటెంట్ బేస్డ్ సినిమాలు చేస్తే తప్పకుండా ఆడియన్స్ యాక్సెప్ట్ చేస్తున్నారు. ఓదెల 2 వల్ల తమన్నాకి చాలా వరకు బెనిఫిటే జరిగింది. నెక్స్ట్ కూడా ఆమె ఇలాంటి కథలను చేసేందుకు డేర్ చేస్తుందని చెప్పొచ్చు.

సో కమర్షియల్ సినిమాలు, స్పెషల్ సాంగ్స్ మాత్రమే కాదు ఇక మీదట తమన్నా లేడీ ఓరియెంటెడ్ సినిమాలకు బెటర్ ఆప్షన్ అవుతుందని చెప్పొచ్చు. ఇది తమన్నాకి మంచి లాభమే చేకూరేలా చేస్తుంది. ఓదెల 2 తర్వాత తమన్నా వేసే నెక్స్ట్ స్టెప్ ఏంటన్నది ఆమె ఫ్యాన్స్ చాలా ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.


అనసూయ భరద్వాజ్ సొగసైన లుక్ మనందరినీ ఉర్రూతలూగించింది

# 'ఢీ' సీక్వెల్ రెడీ అవుతోందా?



మంచు విష్ణు 'కన్నప్ప'తో పాన్ ఇండియాలో పరిచయమవుతున్న సంగతి తెలిసిందే. ఈ సినిమా విజయం సాధిస్తే విష్ణు రేంజ్ మారిపోతుంది. తదుపరి అన్ని పాన్ ఇండియా సినిమాలే చేస్తాడు. విష్ణు ఆలోచనలన్నీ అంతర్జాతీయ రేంజ్ లోనే ఉంటాయి. 'కన్నప్ప' సక్సెస్ అయితే ఏకంగా గ్లోబల్ రేంజ్ లోనే ప్లాన్ చేసే అవకాశం ఉంటుంది. 'కన్నప్ప' షూటింగ్ అంతా న్యూజిలాండ్ లోనే చేసిన సంగతి తెలిసిందే. 'కన్నప్ప' కథకు అక్కడ లోకేషన్లు అయితే బాగుంటుందని 80 శాతం చిత్రీకరణ అక్కడే నిర్వహించారు. అదీ కన్నప్ప రేంజ్. ఇప్పటికే ప్రచారం పనులు కూడా ప్రారంభమయ్యాయి. గుంటూరులో రోడ్ షో నిర్వహించారు. భారీ ఎత్తున ప్రేక్షకులు కనిపిస్తున్నారు. ఆ సంగతి పక్కన బెడితే విష్ణు హీరోగా శ్రీనువైట్ల దర్శకత్వంలో 'ఢీ 'సీక్వెల్ చేసే ఆలోచనలో ఉన్నట్లు గతంలోనే ప్రకటించిన సంగతి తెలిసిందే. కానీ ఆ తర్వాత మళ్లీ ఈ టాపిక్ తెరపైకి రాలేదు. సీక్వెల్ విషయంలో వైట్ల కంటే విష్ణు సీరియస్ గానే ఉన్నాడు. ఢీ సక్సెస్ అవ్వడంతో సీక్వెల్ చేస్తే బాగుటుంది? అన్నది విష్ణు ఐడియానే. ఈ నేపథ్యంలో కన్నప్ప రిలీజ్ తర్వాత డీ సీక్వెల్ ఆలోచన చేసే అవకాశం ఉందా? అంటే అవుననే అనాలి. అయితే అది 'కన్నప్ప' రిజల్ట్ మీద ఆధారపడి ఉండొచ్చు. 'కన్నప్ప' సక్సెస్ అయితే విష్ణు వెంటనే ఢీ సీక్వెల్ చేసే అవకాశాలు తక్కువగా ఉంటాయి.ఎందుకంటే 'ఢీ' అనేది రీజనల్ మార్కెట్ సినిమా మాత్రమే. అది పాన్ ఇండియా కంటెంట్ కాదు. ఒకవేళ కన్నప్ప ప్రతికూల ఫలితం సాధిస్తే ఢీ సీక్వెల్ వేగంగా చేసే ఛాన్స్ ఉంటుంది. ప్రస్తుతం శ్రీను వైట్ల కూడా అవకాశాలు లేక ఖాళీగా ఉంటున్న సంగతి తెలిసిందే. ఫాం లో ఉన్నంత కాలం బాగానే కొనసాగాడు. కానీ ఆ తర్వాత చేసిన సినిమాలు సరిగ్గా ఆడ లేదు.